# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శుక్రవారం 28, ఏప్రిల్ 2023 16 పేజీలు






## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహ స్వామి నిత్యకల్యాణం




## జీతాలు రాక.. అవస్థలు

2 లో..

**పంచాయతీ అధికారుల నిర్లక్ష్య దోరణి వల్లనే అని మండిపడుతున్న కార్మికులు**

**ధీన స్థితిలో విలవిలలాడుతున్న మల్టీపర్పస్‌ల జీవితాలు**

**అధికారులకు నిరవధిక సమ్మె నోటీసు**

**గుండాల ప్రభాతవార్త :** దినం పనిచేస్తే పూట గడవని గ్రామపంచాయతీ మల్టీపర్పస్ వర్కర్లకు వేతనాలు అందక వారి పరిస్థితి దయనీయంగా మారింది. ఒకవైపు వేతనాలు అందక మరో వైపు మల్టీపర్పస్ సేవల కింద కారోబార్లు, బిల్ కలెక్టర్లు, పంపు డ్రైవర్లు ఖచ్చితంగా మురికి కాలువలను శుభ్రం చేయడంతో పాటు వీధులను శుభ్రం చేయాలని అధికారుల నుండి ఎదురు అవుతున్న వేధింపులు తాళలేక ఆత్మహత్యలే శరణ్యమంటే కొంతమంది సిబ్బంది బిక్కుబిక్కుమంటే కాలం వెళ్లదీస్తున్న సంఘటనలు సైతం లేకపోలేదు.



యాదాద్రి భువనగిరి జిల్లాలో 421 పంచాయతీల్లో 1875 మంది మల్టీపర్పస్ కార్మికులు పనిచేస్తున్నారు. జనాభా 500 మంది ఉన్న గ్రామాలకు ఒక్కరు, 1000లోపు ఉన్న గ్రామాల్లో ముగ్గురు, ఆపైన జనాభా కలిగిన గ్రామాల్లో నలుగురు, ఐదుగురు చొప్పున కార్మికులు



2 లో..

## పరీక్షల నిర్వాహకుల రూటే.. సపరేటు

**- పరీక్షలేవైనా..అధికారులకు కాసుల పంటే**

**-ఓపెన్ పరీక్షల నిర్వహణలో విద్యాశాఖాధికారుల చేతివాటం**

**మిర్యాలగూడ క్రైం, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో టీఎస్‌పిఎస్సీ, ఎస్ఎస్‌సి పరీక్షల నిర్వహణలో బయటపడిన డొల్లాతనంతో నిజమైన అభ్యర్థుల అశలు గల్లంతైనప్పటికీ విద్యాశాఖాధికారుల వైఖరిలో ఎలాంటి మార్పూ లేదు. కనీస విద్యార్హతతో పాటు వివిధ ప్రయోజనాల కొరకు ఉపయోగపడే ఓపెన్ టెన్త్, ఇంటర్ పరీక్షల నిర్వహణలో విద్యాశాఖ అవలంభిస్తున్న నిర్లక్ష్య వైఖరితో నిర్వహకులు చేతివాటం ప్రదర్శించడంతో అభ్యర్థుల నుండి వేలాదిగా డబ్బులు చేతులు మారుతున్నట్లు అరోపణలు వినవస్తున్నాయి.

మిర్యాలగూడ పట్టణంలోని ఐదు పరీక్ష కేంద్రాల్లో ఈనెల 25 నుండి ప్రారంభమైన అయా పరీక్షలకు 527మంది హాజరు కావాల్సి ఉండగా 475మంది మాత్రమే హాజరయ్యారని, పరీక్షల నిర్వహణ బాధ్యతలు గత కొంతకాలంగా ఒకే వ్యక్తి అధీనంలో కొనసాగడంతో అంతర్యమేమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. అన్ని తానై పరీక్షల నిర్వహణలో విధుల్లో అనే ఉపాధ్యాయులతో పాటు అభ్యర్థులను సమన్వయం



2లో...

## రోడ్డు భద్రతపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించిన డీజీపీ

**హాజరైన ఎస్పీ రాజేంద్రప్రసాద్**

సూర్యాపేట, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:
రాష్ట్రంలో రహదారుల భద్రత రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధించి రాష్ట్ర డీజీపీ గురువారం కమిషనరేట్లు, జిల్లా పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన



2లో...

## వ్యవసాయ న్యాయ సలహా కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా కోర్టు న్యాయమూర్తి గౌతమ్ ప్రసాద్**

పెన్‌పహాడ్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:
న్యాయశాఖ ద్వారా ఏర్పాటు చేసిన వ్యవసాయ న్యాయ సలహా కేంద్రాన్ని గ్రామీణ ప్రజలు, రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కోర్టు న్యాయమూర్తి, న్యాయ

## ధాన్యం సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలి: అడిషనల్ కలెక్టర్



2లో...

# జీతాలు రాక.. అవస్థలు

(మొదటి పేజీ తరువాయి..)

విధులు నిర్వర్తిస్తున్నారు. ఒక్కొక్కరికి రూ.8,500 వేతనం అందాలి. ఇదిలా ఉండగా మల్టీపర్పస్ జీవోతో మస్తు సమస్యలు గ్రామ పంచాయతీ సిబ్బంది ఎదుర్కొంటున్నారు. బిల్ కలెక్టర్లు, ట్రాక్టర్ డ్రైవర్లుగా, పంపు డ్రైవర్లే సఫాయి కార్మికులుగా వీధులు నిర్వహించాల్సిన దుస్థితి నెలకొన్నది. ఏళ్ల తరబడి నుండి గ్రామపంచాయతీల్లో పనిచేస్తున్న పంచాయతీ కార్మికుల వేతనాలు పెంచుతూ ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. ఎంతో మంది కార్మికుల్లో ఆనందం వెల్లివిరిసినా మల్టీపర్పస్ సేవలు నిర్వహించాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఫలితంగా ఉన్నత విద్యను అభ్యసించిన అనేక మంది నిరుద్యోగులు పొట్టకూటి కోసం గ్రామపంచాయతీ బిల్ కలెక్టర్లుగా, వాటర్ మెన్లుగా, సఫాయి కార్మికులుగా విధులు నిర్వహించాల్సిన దుస్థితి దాపురించింది. కొన్ని గ్రామపంచాయతీల్లో బిల్ కలెక్టర్లు ఇటీవల గ్రామపంచాయతీలకు మంజూరు అయిన ట్రాక్టర్లుకు డ్రైవర్లుగా విధులు నిర్వహించాల్సిన దుస్థితి నెలకొంది. గత రెండు దశాబ్దాలుగా గ్రామపంచాయతీ పరిధిలోని ప్రజలకు నామమాత్ర వేతనాలపై మంచినీటిని సరఫరా చేస్తున్న పంపు డ్రైవర్లు నేడు ప్రభుత్వం జారీ చేసిన మల్టీపర్పస్ జీవోతో మురికికాలువలను శుభ్రం చేయడంతో పాటు వీధులను శుభ్రం చేస్తున్న సంఘటనలు యాదాద్రి భువనగిరి జిల్లాలో కోకొల్లలుగా ఉన్నాయి. ఇదిలా ఉంటే కొన్ని గ్రామపంచాయతీల్లో విధులు నిర్వహిస్తున్న పంచాయతీ కార్మికులకు స్థానిక సర్పంచ్‌లకు భిన్నాభిప్రాయం ఉంటే అనేక వివాదాలకు తావిస్తున్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో 1875 మంది గ్రామపంచాయతీ కార్మికులు విధులు నిర్వహిస్తున్నట్లు అధికారిక గణాంకాలు వెల్లడిస్తున్నాయి. గత సంవత్సర కాలంగా గ్రామపంచాయతీల్లో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి రూ.8.500 చొప్పున గౌరవ వేతనాలు చెల్లిస్తున్నారు. కాగా కొన్ని గ్రామపంచాయతీల్లో నూతనంగా ఎన్నికైన పాలకవర్గాలు తమకు అనుకూలమైన వ్యక్తులను పంచాయతీల్లో సిబ్బందిగా నియమించుకుని గత రెండు దశాబ్దాలుగా విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి వచ్చే గౌరవ వేతనాలను భాగాలుగా విభజించి పంచుతున్న సంఘటనలు జిల్లాలో అనేక గ్రామాల్లో ఉన్నాయి. ఈ విషయంపై సంబంధిత పంచాయతీ కార్యదర్శులను నిలదీస్తే ఏమిచేయలేని నిస్సహాయ స్థితిలో ఉండి ఏమి సమాధానాలు చెప్పలేక మాటాదాటవేస్తున్నారు. ఇప్పటికైన సంబంధిత అధికారుల స్పందించి గ్రామపంచాయతీల్లో విధులు నిర్వహిస్తున్న బిల్ కలెక్టర్లు, వాటర్ మెన్స్, సఫాయి కార్మికులు ఏఏ విధులు నిర్వహించాలో స్పష్టమైన ఆదేశాలు జారీ చేసి గ్రామపంచాయతీ కార్మికుల్లో నెలకొన్న భేదాభిప్రాయాలకు తెరదించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. వాస్తవంగా దినం పనిచేస్తే పూట గడవని పరిస్థితి మల్టీపర్పస్ సిబ్బంది, గ్రామపంచాయతీ కార్మికులకు సకాలంలో వేతనాలు చెల్లించకపోతుం డడంతో అర్ధాకలితో కడుపుని చంపుకుంటూ విధులు నిర్వహిస్తున్న వారి గోడు పట్టించుకున్న నాధుడే కరువయ్యారు. కరోనా కష్టకాలంలో అరచేతిలో ప్రాణాలు పెట్టుకొని గ్రామపంచాయతీ కార్మికుల ప్రజలకు మెరుగైన సేవలందించడంతో సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రినే సిఫాయి అన్న మీకు సలాం అని కితాబిచ్చారు.

# ధాన్యం సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలి: అడిషనల్ కలెక్టర్

**చిట్యాల రూరల్, ఏప్రిల్ 27 ప్రభాతవార్త**

ధాన్యం సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతుల నుండి డబ్బులు వసూలు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా అడిషనల్ కలెక్టర్ భాస్కర్‌రావు, డీసీఎస్‌వో వి. వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం మండలంలోని ఉరుమడ్ల, పెద్దకాపర్తి గ్రామాల్లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను వారు గురువారం పరిశీలించారు. రైతులతో మాట్లాడి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ఆరా తీశారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు త్వరితగతిన కొనుగోలు చేయాలని అధికారులకు సూచించారు. వర్ష సూచనలు ఉన్నందున ధాన్యం తడవకుండా నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కేంద్రాలను అధికారులు, సూపర్‌వైజర్లు పరిశీలించాలని ఆదేశించారు. వారి వెంట



డీసీవో శ్రీను, తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులు, సివిల్ సప్లయ్ ఆర్ఐ లింగస్వామి, కందిమళ్ల శిశుపాల్‌రెడ్డి ఉన్నారు.

# చదువుతోనే అభివృద్ధి సాధ్యం

## ఎంచుకున్న రంగంలో రాణించాలి

## ఖమ్మం మహిళా ప్రాంగణాన్ని జిల్లా కలెక్టర్ వీపీ. గౌతమ్




**ఖమ్మం, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:**

చదువుతోనే అభివృద్ధి సాధ్యమని ఎంచుకున్న రంగాలలోనే నైపుణ్యాన్ని సాధించాలని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ అన్నారు. గురువారం ఖమ్మం నగరం టేకులపల్లి మహిళా ప్రాంగణాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా శిక్షణ పొందుతున్న విద్యార్థినిలతో కలెక్టర్ మాట్లాడి ప్రాంగణంలో పొందుతున్న సౌకర్యాలను తెలుసుకున్నారు. శిక్షణకు సంబంధించిన ప్రశ్నలు అడిగి విద్యార్థులనుండి సమాధానాలు రాబట్టారు. విద్యార్థునిలు ఇచ్చిన సమాధానాలతో సంతృప్తి చెందారు. నర్సింగ్, కంప్యూటర్, టైలరింగ్‌లలో వృత్తి నైపుణ్య శిక్షణ పొందుతున్న విద్యార్థులకు జిల్లా ప్రాంగణం అధికారి సమకూర్చిన పుస్తకాలను జిల్లా కలెక్టర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీకు అందించిన పుస్తకాలను ప్రతి రోజు చదివి అందులో ఉన్న పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు. ఉన్నతంగా చదువుకొని భవిష్యత్‌లో స్థిరపడాలని, ఇక్కడ కల్పిస్తున్న సౌకర్యాల నడుమ ఆహ్లాదకర వాతావరణంలో వృత్తి శిక్షణలో నైపుణ్యం సాధించడం ద్వారా ఉపాధి అవకాశాలు సులభతరమవుతాయని అన్నారు. టైలరింగ్‌లో చక్కని ప్రాధాన్యత కనబరిచిన విద్యార్థులకు అత్యాధునిక కుట్టుమిషన్‌లు అందిస్తామని, కంప్యూటర్ కోర్సులో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారిలో ఇద్దరికి ల్యాప్ ట్యాప్స్ బహుమతిగా ఇస్తామని విద్యార్థులను ఉత్తేజ పరిచారు. నర్సింగ్ కోర్సు చేస్తున్న విద్యార్థులకు మంచి అవకాశాలు లభిస్తాయని, మన జిల్లాకు వైద్య కళాశాల మంజూరైన సందర్భంగా నర్సింగ్ కోర్సు చేసిన విద్యార్థులకు మంచి అవకాశాలు అభిస్తాయని, వారి ప్రతిభ ఆధారంగా ప్రభుత్వ ఆస్పత్రిలో కాంట్రాక్ట్ పద్ధతిలో నియామకాలు చేపడతామని అన్నారు. ఏఎన్ఎం ప్రథమ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు పుస్తకాలు, స్టడీ మెటీరియల్స్ అందించారు. ఈ సందర్భంగా ప్రాంగణంలోని అన్ని గదులను, ఆవరణను పరిశీలించి పచ్చదనం,పరిశుభ్రత, రిసెప్షన్ కౌంటర్,సోకేషల నిర్వహణ పట్ల ప్రాంగణం అధికారిని కలెక్టర్ అభినందించారు. ఇదే తరహాలో ప్రాంగణం అభివృద్ధి చేయాలని, మరిన్ని కొత్త కోర్సులను తీసుకురావాలని, ఇందుకు అవసరమైన సహాయ,సహకారాలను తప్పకుండా అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాంగణం అధికారి వేల్పుల విజేత, సిబ్బంది నాగ సరస్వతి, హిమ బిందు, స్పందన, మల్లిక్, రమేష్, విజయ్ కుమార్, వెంకటేశ్వర్లు, దుర్గారావు, శాంతమ్మ, కళ్యాణి, ఏఎన్ఎం బోధన సిబ్బంది లాలయ్య, సుకన్య, మంజుల, టైలరింగ్ సిబ్బంది అరుణ, కంప్యూటర్ ఇన్‌స్ట్రక్టరన, షానాజ్,, తదితరులు పాల్గొన్నారు.

# పరీక్షల నిర్వాహకుల రూటే సప'రేటు'

(మొదటి పేజీ తరువాయి..)

చేసుకుంటూ ఉపాధ్యాయులు పరీక్షాక రేటు కట్టి లక్షలు దండుకుంటున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ముందస్తుగా అయా పరీక్షల విధులు నిర్వహించేందుకు డ్యూటీ వేయించుకునేందుకు ఉపాధ్యాయులు పోటీ పడడం వాటి వల్ల లాభాలు ఎలాంటివో అర్థమవుతోంది. మహిళలు, గృహిణిలు, నిరుద్యోగులు కనీస విద్యార్హత కోసం తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో మండలంలోని అభ్యసన కేంద్రాల ద్వారా అభ్యర్థులు విద్యాభ్యసించాల్సి ఉండగా నేరుగా పరీక్షలు రాసేందుకు అధికారులను ప్రసన్నం చేసుకొని యథేచ్ఛగా మాస్‌కాపియింగ్‌కు పాల్పడుతున్నట్లు పలువురు పేర్కొంటున్నారు. పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో చివరి అర్ధగంటకు సమాధాన పేపర్లలో జవాబులు అందిస్తే అర్ధగంటలకు ప్రతి అభ్యర్థికి రూ.300ల చొప్పున వసూళ్లు చేస్తున్నట్లు పేరు చెప్పేందుకు ఇష్టపడని అభ్యర్థిని తెలిపారు.అదే విధంగా బకాల్‌వాడ పరీక్ష కేంద్రంలో ఒకరిబదులు ఒకరిని పరీక్షలకు అనుమతించేందుకు రూ. 3వేలని, నేరుగా అభ్యర్థే పరీక్షకు హాజరైె ప్రతి పేపర్‌కు రూ.500ల చొప్పున వసూళ్లు చేస్తున్నట్లు సమాచారం. పరీక్షల నిర్వహణలో పకడ్బందీగా నిర్వహణ చేపట్టాల్సి ఉన్నప్పటికి అధికారుల అలసత్వంతో ఇలాంటి ఉద్దాంతాలు యధేచ్ఛగా కొనసాగడంతో పరీక్షలపై నిజమైన అభ్యర్థులు విశ్వసనీయత కోల్పోతున్నారు. పట్టణంలో జరుగుతున్న ఓపెన్ పరీక్ష నిర్వహణ తీరుపై ఆరోపణలు వెల్లువెత్తడంతో గురువారం జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) కుష్బుగుప్తా అమె పరీక్ష కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసి మాస్‌కాపియింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

పరీక్షల నిర్వహణపై ఓపెన్ స్కూల్ సొసైటి జిల్లా సమన్వయకర్త జగదీష్‌ను ఫోన్‌లో వివరణ అడగగా ఈ విషయాన్ని దాటవేశారు.

# ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం

**మఠంపల్లి ఏప్రిల్ 27 ప్రభాతవార్త**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీ నరసిం హస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో గురువారం ప్రత్యే క పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించు కొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మీనర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించిన డీజీపీ

(మొదటి పేజీ తరువాయి..)

చర్యలపై డిజీపీ సూచనలు సలహాలను అందించారు. జిల్లాలో రోడ్డు బద్రత ప్రమాదాల నివారణ పట్ల తీసుకుంటున్న చర్యలు ప్రణాళికలను ఎస్పీ వివరించారు. బారికేడ్స్ ఏర్పాటు చేయడం, లైటింగ్ ఏర్పాటు చేయడం, చెట్ల పొదలు తొలగించడం, కూడల్ల వద్ద, బ్లాక్ స్పాట్స్ వద్ద నివారణ చర్యలు, ఇంజనీరింగ్ లోపాలను సవరించడం సైన్ బోర్డ్‌లు ఏర్పాటు, స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు లాంటి చర్యలు తీసుకుంటున్నామని, అలాగే ప్రజల్లో అవగాహన కల్పిస్తూ నిత్యం వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్నామని ఎస్పీ వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ వెంట డీఎస్పీలు నాగభూషణం, వెంకటేశ్వరరెడ్డి, రవి స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ న్యాయ సలహా కేంద్రన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి..)

సేవాదికార సంస్థ చైర్మన్ బి. గౌతమ్ ప్రసాద్, జిల్లా కోర్టు సీనియర్ సివిల్ న్యాయమూర్తి, న్యాయ సేవాదికార సంస్థ కార్యదర్శి పి. శ్రీవాణి అన్నారు. గురువారం మండల కేంద్రంలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వ్యవసాయ న్యాయ సలహా కేంద్రాన్ని ప్రారంభించి రైతులకు అవగాహన కల్పించేందుకు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించగా ముఖ్యఅతిథులుగా పాల్గొని మాట్లాడారు. ఆర్థికంగా వెనుకబడిన వారికి న్యాయం చేకూర్చేందుకు ఈ సలహా కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనంతరం జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. రామారావు నాయక్ మాట్లాడుతూ రైతులు పంట పొలాలలో విత్తనాలు వేసినది మొదలుకొని పంట అమ్ముకునే వరకు వారు కొనుగోలు చేసిన ప్రతి దానికి బిల్లులు తీసుకొని మోసాలు జరిగినప్పుడు న్యాయదికార సంస్థకు తెలియజేసి తమ సమస్యలు పరిష్కరించుకోవచ్చని తెలిపారు. మండలంలో ప్రప్రదమంగా వ్యవసాయ న్యాయ సలహా కేంద్రాన్ని ఏర్పాటు చేసినందుకు న్యాయమూర్తులకు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు.

# 28వ రోజు కొనసాగుతున్న రిలే నిరాహార దీక్ష

*ఆలేరు, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:*

ఆలేరు పట్టణ మున్సిపాలిటీ పరిధిలో అసంపూర్తిగా ఉన్న రైల్వే అండర్‌పాస్ నిర్మాణాన్ని పూర్తి చేయాలని బీజేపీ ఆద్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహాదీక్ష కార్యక్రమం గురువారం 28వ రోజుకు చేరుకుంది. దీక్షలో కూర్చున్న బీజేపీ పట్టణ అధ్యక్షులు బడుగు జహంగీర్ అండర్‌పాస్ కమిటీ సభ్యులు సీనియర్ నాయకులు తోట వెంకటయ్య, కార్యదర్శి కుడికాల మురళిలకు సుంకరి సృజన్‌కుమార్ పూసలోజు కృష్ణ వడ్డేమాన్ కిషన్ లు పూలమాలలు వేసి దీక్షను ప్రారంభించారు. ఈ సందర్భంగా అండర్‌పాస్ కమిటీ కన్వీనర్ బందెల సుభాష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిధులతో రైల్వే ట్రాక్‌కు ఇరువైపులా అండర్‌పాస్ పూర్తి చేయకుండా గత నాలుగు సంవత్సరాలుగా స్థానిక



ఎమ్మెల్యే మున్సిపాలిటీ పాలకవర్గం నిర్లక్ష్యం విచారకరమని ఈ నిర్లక్ష్యం ఇలాగే కొనసాగితే రానున్న కొన్ని రోజుల్లో రైల్వే రద్దీ దృష్ట్యా ట్రాకు కింద నీరు నిలిచి బ్రిడ్జి కుంగుతున్నందున రైల్వే అధికారులు నిబంధనల ప్రకారం రైలు పట్టాల మీదుగా ఇరువైపులా ప్రజలు రాకపోకలు సాగించడం నిషేదం ఉన్నందును జరిమానా జైలు శిక్ష విదించే అవకాశం ఉందని అన్నారు. అదే జరిగితే ప్రజలు ఇంకా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్తితి ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ చిరిగే శ్రీనివాస్, పట్టణ ప్రదాన కార్యదర్శి కమిటీ సబ్యులు పులి పలుపుల మహేష్, ఉపాధ్యక్షులు జట్టా సిద్దులు, ఎనగందుల రమేష్‌మల్‌రెడ్డి, నరసింహారెడ్డి, కటకం నందం పత్తి రాములు, బండ శ్రీనివాస్, కర్రె మల్లేష్, కటకం వెంకటేష్, మంత్రి బాస్కర్, చిట్టి మిల్ల సిద్దులు, పూల హనుమంతు, జూల శ్రీదర్, ఎలుగల ఆంజనేయులు, గుత్తి కృష్ణ, ఆటో ఇసాక్ తదితరులు పాల్గొని సంఘీబావం తెలియజేశారు.

# మద్యం సేవించి వాహనం నడిపితే జైలు శిక్ష

*ఆలేరు, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:*



మద్యం సేవించి నడిపితే జైలు శిక్ష అనుభవించాల్సి ఉంటుందని యాదాద్రి ట్రాపిక్ సీఐ శివశంకర్‌గౌడ్ అన్నారు. గురువారం స్థానిక పట్టణ కేంద్రంలో యాదాద్రి సర్కిల్ ట్రాపిక్ పోలీసుల వాహనాల తనిఖీలు నిర్వహించిన సందర్భంగా వాహనదారులకు అవగాహన కల్పించారు. వాహనాలకు ముందు, వెనుక నెంబరు ప్లేట్లు విదిగా ఉండాలని, డ్రైవింగ్ లైసెన్స్, వాహన ఇన్సూరెన్స్‌తో పాటు వాహన పత్రాలు ఉండాలని సూచించారు. వాహన చోదకులు హెల్మెట్ దరించాలన్నారు. 35 ద్విచక్ర వాహనాలకు నెంబర్ ప్లేట్లు లేని కారణంగా జరిమానాలు విధించామన్నారు. స్తానిక సివిల్ ఎస్‌ఐలు ఇద్రిల్ అలీ, వెంకటశ్రీను, ట్రాపిక్ ఎస్‌ఐలు లక్ష్మీనారాయణ, రాజు తదితరులు పాల్గొన్నారు.

# సంఘటిత రైతాంగ ఉద్యమాలకై పోరాడుదాం

*ఆలేరు, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:*




దేశంలో పాలకులు తెస్తున్న సంస్కరణలకు, రైతు చట్టాలకు వ్యతిరేకంగా బలమైన సంఘటిత రైతాంగ ఉద్యమాలు నిర్వహిద్దామని అఖిలభారత రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిని బి. బాస్కర్ అన్నారు. ఎస్ కన్వెన్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన రాష్ట్ర రెండవ మహాసభలలో మాట్లాడారు. మూడవరోజు కార్యదర్శి నివేదిక ఉద్యమ సమీక్షను నిర్వహించి అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పలు తీర్మానాలు ఆమోదించారు. పారెస్ట్‌లో పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని పోడు భూముల్లో కందకాలు నిలిపివేసి రైతుబందు వర్తింపజేయాలని, అకాల వర్షంతో నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకుని నష్టపరిహారం అందించాలని, వ్యవసాయ చట్టాలను రద్దు చేయాలని, పెరుగుతున్న ధరల కనుగుణంగా రైతు కూలీలకు చట్టం తేవాలని, దళితులు మైనార్టిల పట్ల జరుగుతున్న దాడులను అరికట్టాలని పలు తీర్మానాలు చేశారు. నూతన కార్యవర్గం 19 మందితో ఎన్నిక అద్యక్షులుగా మామిడాల బిక్షపతి ఉపాధ్యక్షులుగా జడ సత్యనారాయణ ఎదల పెల్లి సత్యం, ప్రధాన కార్యదర్శిగా బి. బాస్కర్ సహాయ కార్యదర్శిగా గౌని ఐలయ్య, మొగిలి ప్రతాపరెడ్డి కోశాదికారిగా దేశట్టి రామచంద్రం, సభ్యులుగా ఎల్ బీమన్న గంగారెడ్డి బుర్కా వెంకన్న ముత్తారం గిరి చిలువేరు ఉప్పలయ్య, బానోతుల గంగారావు, గోవర్దన్ గోపి రాములను ఏకగ్రీవంగా ఎనుకోవడం జరిగిందని తెలిపారు.

# మతోన్మాద బీజేపీని కట్టడి చేసేందుకే

## బీఆర్ఎస్‌తో వామపక్షాల ప్రయాణం

*పెన్‌పహాడ్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:*



దేశంలో మతోన్మాదంతో, అత్యంత ప్రమాదకరమైన పరిస్థితిని సృష్టించిన బీజేపీ ఆగడాలను అరికట్టేందుకు తెలంగాణలో వామపక్షాల బీఆర్ఎస్‌తో కలిసి ప్రయాణం చేస్తున్నాయని, సీపీఐ జిల్లా కార్యవర్గ సబ్యులు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి దూలిపాల దనుంజయ నాయుడు అన్నారు. గురువారం మండల కేంద్రంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రావుల సత్యం, ఏఐవైఎఫ్ సూర్యాపేట జిల్లా అద్యక్షులు చిలక రాజు శ్రీనుతో కలిసి పాత్రికేయులతో మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ పార్టీ అధికారంలోకి వచ్చిన తొమ్మిది సంవత్సరాల కాలంలో తొమ్మిది రాష్ట్రాల ప్రభుత్వాలను కూల్చివేసిందని, లాబాల బాటలో ఉన్న అన్ని ప్రభుత్వ రంగ సంస్థలను అదాని కంపెనీకి తక్కువ దరకే విక్రయించి, ఆదాని ఇచ్చే కమిషన్‌తో వివిధ రాష్ట్రాల్లో ఎన్నికైన ప్రభుత్వాలు కూల్చి వేయడం హేయమైన చర్య అని , ఈ తొమ్మిది సంవత్సరాల పరిపాలనలో బీజేపీ 150 లక్షల కోట్ల అవినీతికి పాల్పడిందని అయినప్పటికీ ఒక్క కేసు కూడా నమోదు కాకపోవడం విడ్డూరంగా ఉందని ఆయన అన్నారు. దేశంలో మహిళా వేదింపుల కేసులు నమోదు ఎక్కువగా బీజేపీ పార్టీకి చెందిన 58 మంది ఎమ్మెల్యేలు 70 మంది ఎంపీలు ఉన్న పార్టీ బీజేపీ అని అలాంటి బీజేపీని నిలువరించేందుకు వామపక్షాలు లౌకికప్రజాతంత్ర పార్టీలన్నీ ఏకం కావాలని ఆయన కోరారు.

# వాడ వాడల మేడే వారోత్సవాలు ఘనంగా నిర్వహించాలి

## రణపంగ కృష్ణ

*పెన్‌పహాడ్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:*




చికాగో నగర అమర వీరుల స్ఫూర్తితో మోదీ కార్మిక వ్యతిరేక విధానాలపై వాడ వాడలా మేడే సందర్భంగా సీఐటీయు జెండాలు ఎగురవేయాలని సీఐటీయు జిల్లా కమిటీ సభ్యులు రణపంగ కృష్ణ పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో భవన నిర్మాణ కార్మికుల సమావేశంలోఓ పాల్గొని ఈ సందర్భంగా రణపంగ కృష్ణ మాట్లాడుతూ 8 గంటల పనిదినాల కొరకు సాగిన మహత్తర పోరాటంలో అమరులైన కార్మిక నాయకుల సాక్షిగా నేడు దేశంలో మోదీ ప్రభుత్వం కార్మికులను తిరిగి 200 సంవత్సరాల నాటి పరిస్థితికి తీసుకువచ్చి 12 గంటలు పని తీసుక వస్తున్నారని ఆయన విమర్శించారు. లేబర్ కోడులు తెచ్చి పోరాడి సాధించుకున్న కనీసం వేతన చట్ట, పని భద్రత చట్టం పీఎఫ్, ఇఎస్ఐ లాంటి చట్టాలు లేకుండా చేస్తున్నారని ఆయన విమర్శించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో వాడవాడనా మేడే సందర్భంగా వారం రోజుల పాటు ఆట, పాట కవి సమ్మేళనలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అద్యక్షులు ఎస్‌కె. బాష, వలపట్ల కృష్ణ, పొంగుల యాదగిరి, మామిడి హుస్సేన్, గణేష్, వెంకటమ్మ, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

# వివోఏల దీక్షలకు టిటిడిపి నేతల మద్దతు

## దీక్షలో పాల్గొన్న నూకల శ్రీధర్‌రెడ్డి,యాతాకుల

*కట్టంగూర్, ఏప్రిల్ 27 ప్రభాతవార్త*



వివోఏలు చేస్తున్న సమ్మెకు గురువారం టిటిడిపి నేతలు తమ సంఘీభావం ప్రకటించారు. ఈసందర్భంగా టిటిడిపి భువనగిరి పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి నూకల శ్రీధర్‌రెడ్డి,నకిరేకల్ నియోజకవర్గ టిడిపి కన్వీనర్ యాతాకుల అంజయ్యలు మాట్లాడుతూ గత పది రోజులుగా తెలంగాణవ్యాప్తంగా గత పది రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని విమర్శించారు. వివోఏలు గ్రామాల్లో గ్రామ సంఘానికి వెట్టి చాకిరి చేస్తున్నారని, వారికి కనీస వేతనంగా రూ.26వేలను చెల్లించాలని,ఉద్యోగ భద్రత కల్పించాలని, ఆరోగ్యభీమా పది లక్షల రూపాయల సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. వారి సమ్మెకు టిటిడిపి పూర్తి సంఘీభావాన్ని ప్రకటిస్తుందన్నారు. సంఘీభావం ప్రకటించినవారిలో టిటిడిపి ఎస్సీసెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గద్దపాటి వెంకటేశ్వర్లు, టిటిడిపి మండలపార్టీ అధ్యక్షులు బూరుగు తిరుమలేష్‌గౌడ్, దెందె సైదులు, గద్దపాటి పాపయ్య, వివోఏల సంఘం మండలశాఖ అధ్యక్షురాలు బండ నాగమణి, గద్దపాటి నాగేష్,పొడిచేటి సులోచన, సుజాత, రెహానా, శిరీష, శైలజ, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# హమాలీలను పరామర్శించిన ఎంపీపీ

*పెన్‌పహాడ్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:*



అనంతారం పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రంలో బుధవారం ప్రమాదవశాత్తు బస్తాలు కూలీ ఐదుగురు హమాలీలకు గాయలైన సంగతి విదితమే కాగా గాయపడిన బీమ్‌పంగి వెంకన్న, ఉప్పరి వెంకన్న, కడెం సుందరయ్య, మామిడి వెంకన్నలను సూర్యాపేట ఆసుపత్రిలో చికిత్స పొందు తుండగా ఎంపీపీ నెమ్మాది బిక్షం, పీఏసీఎస్ చైర్మన్ నాతాల జానక రాంరెడ్డి, గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా వారు డాక్టర్లు, వైద్య సిబ్బందితో మాట్లాడి వారు త్వరగా కోలుకునేలాగా సత్వర చికిత్స అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అనాజిపురం సర్పంచ్ చెన్ను శ్రీనివాస్‌రెడ్డి, గంగారపు శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# పెట్టుబడిదారీ విధానాన్ని అంతం చేయాలి

*ఆలేరు, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:*



కార్మికుల హక్కుల రక్షణ కోసం పెట్టుబడిదారీ విధానాన్ని అంతం చేయాలని ఏఐటీయుసీ జిల్లా అద్యక్షులు గోరేటి రాములు పిలుపునిచ్చారు. గురువారం పట్టణ కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో మేడే ఉత్సవాల కరపత్రాన్ని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో హమాలీ కార్మిక సంఘం జిల్లా అద్య క్షులు పల్లె శ్రీనివాస్, కొరుటూరి శ్రీనివాస్, పల్లె వెంకటేష్, సిద్దులు, కిందే వెంకటేష్, దయ్యాల సంపత్, కుమార్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పాత గోల్‌తండాలో కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభం

*అనంతగిరి, ఏప్రిల్ 27 ప్రభాతవార్త*



మండల పరిధిలోని పాత గోల్‌తండా గ్రామంలో గురువారం కంటి వెలుగు శిబిరాన్ని ఎంపిపి చుండూరు వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టి అమలు చేస్తున్న కంటి వెలుగు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 18 సంవత్సరాలు నిండిన వారంతా కంటి దృష్టి లోపాలుంటే శిబిరాలకు వచ్చి పరీక్షలు చేయించుకోవాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమానికి మంచి స్పందన లభిస్తుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు శిబిరాలకు స్వచ్ఛంధంగా హాజరై కంటి పరీక్షలు చేయించుకుంటునా న్రరన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నాగార్జున, మండల వైద్యాధికారి రంజిత్‌రెడ్డి, ఎఎన్‌ఎం కళ్యాణి, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, కంటి వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్‌పర్సన్


*కోదాడ రూరల్, ఏప్రిల్ 27 ప్రభాతవార్త*



పురపాలక సంఘ పరిధిలోని 2వ వార్డు తమ్మరలో జరుగుతున్న సీసీ రోడ్డు నిరా ్మణ పనులను గురువారం మున్సిపల్ చైర్‌పర్సన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులన్నీ నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. తమ్మరలో నిర్మాణంలో ఉన్న సీసీ రోడ్డు పనులు త్వరలోనే పూర్తయి ప్రజలకు అందుబాటులోకి వస్తుందన్నారు. అలాగే సంబంధిత కాంట్రాక్టర్ నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ త్వరితగతిన పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏఈ అంజలి, వర్ క ఇన్‌స్పెక్టర్ రమేష్, దొంగరి బాబు, బూర చందు, సుల్తాను బ్రహ్మం, సుల్తాను కనకయ్య, సిద్దెల వెంకటరమణ, పాపమ్మ, ఉపేందర్, రోశయ్య, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## మేడేను విజయవంతం చేయాలి

*కోదాడ టౌన్, ఏప్రిల్ 27 ప్రభాతవార్త*



మేడేను విజయవంతం చేయాలని తెలంగాణ మెడికల్ అండ్ పబ్లిక్ హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి యాతాకుల మధుబాబు అన్నారు. గురువారం స్థానిక పాత ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించే మేడే వేడుకలకు అన్ని రంగాల్లో పనిచేస్తున్న ట్రేడ్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మే 1న జరిగే మేడే వేడుకలను అన్ని రంగాల కార్మిక సంఘాలు విజయవంతం చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం అనేక కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకువచ్చి అనేక సంస్థలను ప్రైవేట్‌పరం చేస్తుందని అటువంటి కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్‌కె నయీం, నాయకులు శేషు, వెంకటేశ్వర్లు, అబ్దుల్, భూతం శ్రీను, కాంతారావు, విజయ్, అబ్దుల్, విజయలక్ష్మి, అరుణ, కళమ్మ, శైలజ, వరమ్మ ఇతర నాయకులు పాల్గొన్నారు.

## వేలాది మంది విద్యార్థుల చేతులతో రాయబడుతున్న బాలాజినగర్ గ్రామ చరిత్ర

*కోదాడ రూరల్, ఏప్రిల్ 27 ప్రభాతవార్త*

వేలాది మంది పూర్వ విద్యార్థులు, ప్రస్తుత విద్యార్థుల చేత బాలాజినగర్ గ్రామ చరిత్ర లిఖించబడుతుందని తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరు గౌరీశంకర్ అన్నారు. గురువారం స్థానిక కెఆర్‌ఆర్ డిగ్రీ కళాశాలలో మన ఊరు – మన చరిత్రపై జరిగిన అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. కెఆర్‌ఆర్ కళాశాలకు ఆరు దశాబ్దాలుగా ఉత్తమ విలువలతో, అంకితభావంతో పనిచేసిన చరిత్ర ఉందని చెబుతూ ఉద్యమకారులు, రాజకీయ నాయకులు, విద్యావేత్తలకు నిలయమైన ఈ కాలేజి చరిత్రను కనుమరుగు కాకుండా కాపాడుకోవాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. వేలాది మంది విద్యార్థులకు జ్ఞానాన్ని ప్రసాదించి దేశానికి కావాల్సిన మానవ వనరులను అందించిన తల్లి ఒడి బాలాజినగర్ గ్రామమని ఆయన తెలిపారు. ఒక గిరిజన




గ్రామంలో ప్రారంభమైన కెఆర్‌ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎందరో ప్రజా ఉద్యమ యోధులను, పాలనా రంగ నిపుణులను, ప్రజాస్వామ్య రక్షకులను తయారు చేసిందని కొనియాడారు. తమకు జ్ఞానాన్ని అందించిన బాలాజినగర్ గ్రామ చరిత్రను లిఖించి అందజేస్తామని పూర్వ విద్యార్థులు ముందుకు రావడం అభినందించదగిన విషయమన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎం. నాగు మాట్లాడుతూ మన ఊరు మన చరిత్ర ప్రాజెక్టు త ్వరలోనే పూర్తి చేస్తామని, కళాశాల అభివృద్ధి కోసం, విద్యార్థుల అభివృద్ధి కోసం కృషి చేస్తామన్నారు. మన ఊరు – మన చరిత్ర జిల్లా కోఆర్డినేటర్ నందిగామ నిర్మలకుమారి మాట్లాడుతూ మన ఊరు – మన చరిత్ర అంటే మన మూలాలను మనం వెతుక్కోవడమేనని, చరిత్రను నమోదు చేయడం భావితరాలకు ఎంతో అవసరమనా న్నరు. అధ్యాపకుడు వేముల వేముల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మన ఊరు – మన చరిత్ర కార్యక్రమం నూతన చరిత్రకు తలుపులు తెరుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఏవో మాధవి, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ నోముల వెంకటేశ్వర్లు, అధ్యాపకులు సత్యవాణి, శ్రీదేవి, సైదులు, జీఎల్‌ఎన్‌రెడ్డి, నరసింహ, రాజు, సుమలత, నాన్ టీచింగ్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా సచివాలయ నిర్మాణం

*మునగాల, ఏప్రిల్ 27 ప్రభాతవార్త*

తెలంగాణ కొత్త సచివాలయం ఈ నెల 30న ప్రారంభోత్సవం కానుండడంతో సచివాలయానికి శాఖల తరలింపు ప్రారంభం అయిందని మండల రైతు సమన్వయ సమితి కన్వీనర్ సుంకరి అజయ్‌కుమార్ విలేకరుల సమావేశంలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఈ నెల 30న సీఎం కెసిఆర్ చేతుల మీదుగా కొత్త సచివాలయం ప్రారంభం కానుందన్నారు. ఆ రోజు నుండి కొత్త సచివాలయంలో పాలన సాగించాలని ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. అన్ని శాఖలు తమకు కేటాయించిన గదులకు సామాగ్రిని బుధవారం నుండి శుక్రవారం వరకు తరలించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందన్నారు. ఒక్కో అంతస్తులో మూడు శాఖల కార్యాలయాలు ఉండేలా ఏర్పాటు చేశారని తెలిపారు. దేశంలో ఇతర రాష్ట్రాల్లో లేని



విధంగా ప్రస్తుత అవసరాలకు తగ్గట్లు ఆధునిక నిర్మాణ పద్ధతిలో నిర్మించారని తెలిపారు. అత్యాధునిక హంగులతో కూడిన భవన సముదాయాన్ని నాలుగేళ్లలోపే పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేశారన్నారు. సచివాలయానికి గాలి, వెలుతురు వచ్చే విధంగా డిజైన్ చేశారన్నారు. చుట్టూ గదులు, మధ్యలో ఖాళీ స్థలం ఉంచారు. ఎనిమిది ఎకరాల స్థలాన్ని పచ్చదనం కోసం కేటాయించారన్నారు. సీఎం కెసిఆర్ ప్రజలను కలిసేందుకు జనహిత పేరుతో 250 మంది కూర్చునే విధంగా సమావేశ మందిరం, మంత్రులకు, అధికారులకు క్యాబినెట్ సమావేశం కొరకు మరో హాల్ నిర్మించారని తెలిపారు. సచివాలయానికి నాలుగు వైపులా వెడల్పైన మెట్లదారితో పాటు లిఫ్టులు ఏర్పాటు చేశారని తెలిపారు. షార్ట్‌సర్క్యూట్‌తో ఎక్కడా ఎలాంటి అగ్నిప్రమాదాలకు తావు లేకుండా ఉండేందుకు విద్యుత్ సరఫరా వ్యవస్థను ఎక్కడికక్కడ నిలిపి వేసేలా తగిన ఏర్పాట్లు చేశారన్నారు.

## దాతల సహకారం అభినందనీయం

*కోదాడ టౌన్, ఏప్రిల్ 27 ప్రభాతవార్త*

వేసవిలో ప్రభుత ్వ కార్యాలయాలకు వచ్చే ప్రజల దాహార్తిని తీర్చేందుకు శ్రీ కృష్ణ వాటర్ యాజమాన్యం అందించిన సహకారం అభినందనీయమని కోదాడ డిఎస్పీ వెంకటేశ్వరరెడ్డి, మున్సిపల్ కమీషనర్ మహేశ్వర్‌రెడ్డిలు పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో, పట్టణ, రూరల్ పోలీస్ స్టేషన్‌లో రూ. 50 వేల విలువ చేసే మినీ ఫ్రిజ్‌లను శ్రీకృష్ణ వాటర్ యాజమాన్యం డిఎస్పీ వెంకటేశ్వరరెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశ్త్రారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యాపార దృక్పథంతో కాకుండా వేసవిలో ప్రజల సౌకర్యార్థం తాగునీరు అందించేందుకు దాతలు ముందుకు రావడం సంతోషకరమన్నారు. కోదాడలో మొదటిసారిగా ఐఎస్ఐతో కూడిన నాణ్యతా ప్రమాణాలతో పట్టణ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందిస్తున్న శ్రీ కృష్ణ వాటర్ చైర్మన్ యలమర్తి బ్రహ్మారెడ్డి వారి యాజమాన్యాన్ని



అభినందించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సిఐ ఆంజనేయులు, రూరల్ సీఐ నాగదుర్గాప్రసాద్, ఎస్ఐలు రామాంజనేయులు, సాయిప్రశాంత్, సంస్థ ఎండి యలమర్తి వంశీకృష్ణారెడ్డి, డైరెక్టర్లు ఓరుగంటి సతీష్‌కుమార్, షేక్ బాబు, షరీఫ్, సేల్స్ జనరల్ మేనేజర్ పాకనాటి శ్రీనివాస్‌రెడ్డి, డీఈ పిచ్చయ్య, మల్లేష్, కార్యాలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ మహిళా సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శిగా గంగ

*అనంతగిరి, ఏప్రిల్ 27 ప్రభాతవార్త*



బీసీ మహిళా సంక్షేమ సంఘం బలోపేతంలో భాగంగా కమిటీలు వేస్తున్నట్లు బీసీ మహిళా సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షురాలు బచ్చు రాజ్యం గురువారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా అనంతగిరి మండల బీసీ మహిళా సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శిగా బండి గంగను నియమిస్తున్నట్లు ఆమె తెలిపారు. అదే విధంగా గ్రామశాఖ అధ్యక్షురాలిగా పల్లపు మణెమ్మను నియమిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారికి నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు ఇనుగుర్తి వెంకటాచారి, పచ్చిపాల రామకృష్ణ, యరసాని నాగమణి, రెడ్డిమల్ల ఉష, మట్టపల్లి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన ప్రత్యేక అధికారి

*అనంతగిరి, ఏప్రిల్ 27 ప్రభాతవార్త*

మండలంలోని అనంతగిరి, అమీనాబాద్ సెర్ప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యాసంగి ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం మండల ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ధాన్యం కొనుగోళ్ల ప్ర క్రియను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సంతోష్ కిరణ్, ఎపీఎం లక్ష్మి, కొనుగోలు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# మేడే వారోత్సవాలను విజయవంతం చేయాలి

చిట్యాల, ఏప్రిల్ 27 ప్రభాతవార్త

మే 1 నుండి 7వ తేదీ వరకు జరగనున్న మేడే వారోత్సవాలను విజయవంతం చేయాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి పిలుపునిచ్చారు. గురువారం చిట్యాలలో మేకల లింగయ్య స్మారక భవనంలో నిర్వహించిన సీపీఎం మండల కమిటీల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. 138వ మేడే వార్షికోత్సవాల సందర్భంగా పోరాడి సాధించుకున్న 8 గంటల పని విధానాన్ని 12 గంటలకు పొడిగించడంలో కేంద్ర ప్రభుత్వం నిమగ్నమైందన్నారు. మేడే సభల్లో దేశవ్యాప్తంగా జరుగుతున్న మతోన్మాద చర్యలను, రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ప్రజలను చైతన్యపర్చనున్నట్లు తెలిపారు. కేంద్ర హోం



మంత్రి అమిత్‌షా ముస్లింల రిజర్వేషన్ల విషయంలో రెచ్చగొట్టడం ప్రజల మధ్య విభేదాలు సృష్టించే ప్రసంగాలు భాదాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిన ప్రభుత్వం తగిన సౌకర్యాలు కల్పించడంలో విఫలమైందని విమర్శించారు. కెసిఆర్ ప్రకటించిన విధంగా పంట దెబ్బతిన్న రైతులకు ఎకరానికి రూ. 10 వేలు ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. నారబోయిన శ్రీనివాసులు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, జిట్ట సరోజ, రూరల్ మండల కార్యదర్శి ఆరూరి శ్రీను, పామనుగుల్ల అచ్చాలు, శీలా రాజయ్య, ఐతరాజు నర్సింహ, లడే రాములు, రుద్రారపు పెద్దులు, మెట్టు నర్సింహ, నకిరేకంటి రాములు, బొబ్బిలి సుధాకర్‌రెడ్డి, ఉయ్యాల సత్తయ్య, కందగట్ల గణేష్, ఐతరాజు యాదయ్య, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల హామీలను విస్మరించిన కేసీఆర్: సీపీఐ

చిట్యాల, ఏప్రిల్ 27 ప్రభాతవార్త

నీళ్లు, నిధులు, నియామకాల పేరుతో సీఎం కెసిఆర్ తెలంగాణలో అధికారంలోకి వచ్చి తొమి ్మదేళ్లు అవుతున్నా గత ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు చేయలేకపోయాడని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి లొడంగి శ్రావణ్‌కుమార్ విమర్శించారు. సీపీఐ ప్రచార జాత గురువారం చిట్యాల పట్ట ణానికి చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగ నియా మకాల పరీక్ష నిర్వహిచడంలో విఫలం చెందిన టిఎస్‌పిఎస్‌సి కమిటీని పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఏళ్ల తరబడి ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగులను మోసం చేస్తూ పేపర్ లీకేజిలకు పాల్పడిన దోషులను శిక్షించడంలో రాష్ట్ర ప్రభుత్వం సిట్ పేరుతో కాలయాపన చేయ డం తగదన్నారు. జిల్లాలో ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న ఎస్ఎల్‌బిసి, బ్రాహ్మణ వెల్లంల, ధర్మారెడ్డి పిల్లాయిపల్లి కాలువలను పూర్తి చేయకుండా



ప్రజానీకాన్ని మోసం చేస్తున్నారన్నారు. పెరుగుతున్న ధరలకనుగుణంగా ఆసరా పెన్షన్లను రెట్టింపు చేయాలని ఆయన కోరారు. ఇల్లు లేని నిరు పేదలకు రూ. 5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఎండి అక్బర్, పట్టణ కార్యదర్శి ఎస్‌కె షరీఫ్, నాయకులు మేకల భిక్షం, దేశగాని బాలరాజు, గుండాల సత్తయ్య, రావుల చిన్న వెంకన్న, బాల్‌రెడ్డి, బాతుక మల్లారెడ్డి, అజీజ్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్, జగ్జీవన్‌రామ్ విగ్రహాల ఏర్పాటుకు ఎమ్మెల్యే విరాళం

చిట్యాల రూరల్, ఏప్రిల్ 27 ప్రభాతవార్త



చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలోని అంబేద్కర్ మెమోరియల్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆ సంఘం ఆవరణలో ఏర్పాటు చేయనున్న భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్, డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహాల ఏర్పాటుకు నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పంపించిన లక్ష రూపాయల నగదు విరాళాన్ని బిఆర్ఎస్ జిల్లా నాయకులు కొలను వెంకటేష్‌గౌడ్ చేతుల మీదుగా గురువారం ఆ సంఘం అధ్యక్షుడు బుస్సు మధుసూదన్, ప్రధాన కార్యదర్శి దుబ్బ విఘ్నేష్‌లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రాచకొండ కిష్టయ్య, సర్పంచ్ రత్నం పుష్పమ్మ నర్సింహ, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు మారగోని శివశంకర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి బుస్సు వరప్రసాద్, మహిళా విభాగం మండల అధ్యక్షురాలు చెరుకుపల్లి శశిరేఖ మహేష్, యువజన విభాగం మండల ప్రధాన కార్యదర్శి బొడిగె సాయికుమార్, వార్డు సభ్యులు బుస్సు లింగస్వామి, సంఘం సభ్యులు, నాయకులు చెరుకుపల్లి సాయిలు, దుబ్బ కుమారస్వామి, కత్తుల లింగస్వామి, కాసర్ల రాజు, బుస్సు యాదయ్య, జిల్లా లింగస్వామి, చెరుకుపల్లి నాగరత్నం, బడే రవి, బుస్సు అరుణ్, రెడపాక శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు గ్రామీణ ప్రజలకు వరం: ఎంపీపీ

చిట్యాల రూరల్, ఏప్రిల్ 27 ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమం గ్రామీణ ప్రజలకు వరం లాంటిదని ఎంపీపీ కొలను సునీత వెంకటేశంగౌడ్ అన్నారు. మండల పరిధిలోని ఎలికట్టె గ్రామంలో రెండవ విడత కంటి వెలుగు శిబిరాన్ని గ్రామ సర్పంచ్ ఉయ్యాల సత్తయ్యగౌడ్, ఎంపిటిసి గొలనుకొండ దశరథతో కలిసి ఆమె గురువారం ప్రారంభించి మాట్లాడారు. సీఎం కెసిఆర్ హయాంలో అన్ని వర్గాల ప్రజలకు లబ్ది చేకూరుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో చాలా మంది అనేక రకాలైన కంటి జబ్బులతో భాదపడుతున్నారని, వారిని దృష్టిలో పెట్టుకుని సీఎం కెసిఆర్ కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపట్టారని తెలిపారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేయించుకోవాలని, అవసరమైన వారికి ఉచితంగానే కళ్లద్దాలు, మందులను పంపిణీ చేస్తున్నామని, అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం పలువురు లబ్దిదారులకు కళ్లద్దాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి గట్టు కిరణ్‌కుమార్, ఉపసర్పంచ్ సాగర్ల యాదయ్య, బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు ఉయ్యాల కృష్ణయ్య, గ్రామశాఖ అధ్యక్షుడు ఉస్కిళ్ల నాగరాజు, ప్రధాన కార్యదర్శి సోమనబోయిన సంజీవ, వార్డు సభ్యులు ఉయ్యాల పెంటయ్య, కొండ వెంకన్న, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భోజనశాల నిర్మాణానికి రూ. 25 వేలు విరాళం

నడిగూడెం, ఏప్రిల్ 27 ప్రభాతవార్త

స్థానిక శ్రీ షిర్డిసాయిబాబా మందిరంలో భోజనశాల నిర్మాణానికి గాను దాత ముందుకు వచ్చి విరాళం ప్రకటించారు. మండలంలోని నారాయణపురం గ్రామానికి చెందిన కంబాల గురులింగం రమావసంత దంపతులు రూ. 25 వేలు విరాళం అందజేసినట్లు ట్రస్టు అధ్యక్షులు మండవ వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి అనంతుల కృష్ణయ్య తెలిపారు. ఈ సందర్భంగా దాతను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## మేడే స్ఫూర్తితో సంఘటితంగా ఉద్యమించాలి

చిట్యాల, ఏప్రిల్ 27 ప్రభాతవార్త



కార్మిక ఉద్యోగులంతా మేడే స్ఫూర్తితో సంఘటితంగా ఉద్యమించాల్సిన అవసరముందని, సంఘటిత శక్తితోనే మన హక్కులను కాపాడుకుందామని బిఆర్ఎస్ కార్మిక విభాగం పట్టణ శాఖ సమావేశాన్ని గురువారం ఆ సంఘం అధ్యక్షులు పోలేపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామిలతో కలిసి ఆయన హాజరై మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలు కార్మిక వర్గానికి పెనుసవాలుగా మారిందన్నారు. జిల్లా, మండల కేంద్రాలతో పాటు గ్రామాల్లో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే ఉత్సవాలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కోనేటి కృష్ణ, కోఆప్షన్ సభ్యులు పద్మ, యాదయ్య, బిఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి జిట్ట చంద్రకాంత్, యూత్ పట్టణ అధ్యక్షుడు చిత్రగంటి ప్రవీణ్, కార్మికులు జడల నర్సింహ, పోకల ముత్తయ్య, పాల లక్ష్మయ్య, మేడి శేఖర్, రుద్రవరం నర్సింహ, పాల శంకర్, జోగు ప్రవీణ్, ప్రణీత్, బాకి అండాలు, మేడి శోభ, ఉప్పలపల్లి శారద తదితరులు పాల్గొన్నారు.

## సుంకరి భిక్షంకు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు, ఉపాధ్యాయులు

చిట్యాల రూరల్, ఏప్రిల్ 27 ప్రభాతవార్త



పిఆర్‌టియు తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులైన సుంకరి భిక్షంగౌడ్‌ను మండలంలోని గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు, ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ చెరుకు మధుసూదన్‌గౌడ్ ఆధ్వర్యంలో గోపగోని వెంకటరమణ, యువజన విభాగం మండల ప్రధాన కార్యదర్శి బొడిగె సాయికుమార్‌గౌడ్, నాయకులు నమ్మల అనిల్, పిఆర్‌టియు నాయకులు, ఉపాధ్యాయులు గరిషె శేఖర్, గోపగోని సుజాతలు నల్లగొండలో జరిగిన ఆ సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో భిక్షంను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యువజన నాయకులు సునీల్, కొయగూర మహేష్, చెరుకు శివ, చెరుకు సిద్దు, బొడిగె తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అయినా...టీ స్టాల్ వద్ద ఛాయ్ తాగిన చిరుమర్తి

చిట్యాల, ఏప్రిల్ 27 ప్రభాతవార్త




నార్కెట్‌పల్లి హైద్రాబాద్‌కు వెళ్తున్న నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మార్గమధ్యలో చిట్యాల పట్టణ కేంద్రంలోని కెనరా బ్యాంకు ఎదురుగా సర్వీస్ రోడ్డు పక్కన ఉన్న హనుమంతు టీ స్టాల్ వద్ద కొద్దిసేపు ఆగా అక్కడున్న ప్రజలతో మమేకమై ముచ్చటిస్తూ ఛాయ్ తాగుతూ యోగ క్షేమాలు, సమస్యలు తెలుసుకున్నారు. టీ స్టాల్ యజమాని జంపాల యాదయ్యను పలుకరిస్తూ హోటల్ వ్యాపారం ఎలా నడుస్తుందని అడిగారు. ఎమ్మెల్యే సాధారణ టీ స్టాల్ వద్ద ఆగి చాయ్ తాగుతూ అక్కడున్న వారితో మాట్లాడడం పట్ల స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు.

## పల్లెగూడెం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన బిజెపి కిసాన్ మోర్చ ప్రతినిధులు..

బీబీనగర్, ఏప్రిల్ 27 (ప్రభాతవార్త)

బీబీనగర్ మండలం పల్లెగూడెం గ్రామంలో వడగళ్ల వర్షంకు నష్టపోయిన పంట పొలాలను బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్‌రెడ్డి గురువారం పరిశీలించారు. రైతులను ఓదార్చారు. ఎలాంటి షరతులు లేకుండా తడిసిన ధాన్యంను ప్రభుత్వం కొనుగోలు చేసి మద్దతు ధర అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు పోటోళ్ల శ్యామ్‌గౌడ్, కిసాన్‌మోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి సురకంటి రంగారెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ, మండల పార్టీ అధ్యక్షులు సుర్కంటి జంగారెడ్డి, కిసాన్ మోర్చ మండల అధ్యక్షులు ఆల్వ బాలక్రిష్ణారెడ్డి, వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులున్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

చౌటుప్పల్, ఏప్రిల్ 27 (ప్రభాతవార్త)



చౌటుప్పల్ మండలం దండుమల్కాపురం గ్రామంలో రంగ లింగస్వామి ఇటీవల మృతి చెందగా, చిన్ననాటి మిత్రులు 2008-09 పదవ తరగతి పూర్వ విద్యార్థులు కలిసి ఆ కుటుంబానికి సమకూర్చిన రూ.22 వేల నగదును మృతుని కుటుంబ సభ్యులకు గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవ శ్యామ్‌సుందర్, కంచర్ల మధుసూదన్‌రెడ్డి, పల్లెకాడు దర్శన్, ముదిగొండ మహేష్, షేక్ మహ్మద్, నెల్లికంటి శ్రీకాంత్ తదితరులున్నారు.

## కంటి వెలుగు శిబిరం ప్రారంభం


నడిగూడెం, ఏప్రిల్ 27 (ప్రభాతవార్త)



మండలంలోని రత్నవరం గ్రామంలో గురువారం కంటి వెలుగు శిబిరాన్ని ఎంపిపి యాతాకుల జ్యోతి మధుబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టి అమలు చేస్తున్న కంటి వెలుగు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 18 సంవత్సరాలు నిండిన వారంతా కంటి దృష్టి లోపాలుంటే శిబిరాలకు వచ్చి పరీక్షలు చేయించుకోవాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమానికి మంచి స్పందన లభిస్తుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు శిబిరాలకు స్వచ్ఛందంగా హాజరై కంటి పరీక్షలు చేయించుకుంటునా న్నరన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పగడాల పద్మ ప్రభాకర్‌రెడ్డి, ఎంపీవో లింగారెడ్డి, డాక్టర్ అనిత, వార్డు సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలపై అవగాహన పెంపొందించుకోవాలి

నడిగూడెం, ఏప్రిల్ 27 (ప్రభాతవార్త)




కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన పెంపొందించుకోవాలని మండల బిజెపి ప్రధాన కార్యదర్శి మేకల నాగరాజు అన్నారు. పీఎం దిశ కార్యక్రమంలో భాగంగా మండలంలోని చెన్నకేశవాపురం గ్రామంలో గురువారం రిజిస్ట్రేషన్ చేయించుకునే విద్యార్థులకు పరీక్షలు నిర్వహించారు. ఉత్తీర్ణులైన వారికి సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. రూ. 2 లక్షల ఇన్సూరెన్స్ చేయించారు. ఖమ్మం, నడిగూడెం, కోదాడ, రత్నవరం, కేశవాపురం ను ఒడి పలువురు విద్యార్థులు వచ్చి పరీక్షలు రాశారు. 14 ను ఒడి 60 సంవత్సరాలలోపు వారు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, మేకల లక్ష్మి, నవ్య, జ్యోతి, ప్రవళిక తదితరులు పాల్గొన్నారు.

## రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి : బిజెపి రాష్ట్ర నాయకులు గూడూరు నారాయణరెడ్డి

బీబీనగర్, ఏప్రిల్ 27 (ప్రభాతవార్త)

బీబీనగర్ మండలం రాఘవాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం బిజెపి రాష్ట్ర నాయకులు గూడూరు నారాయణరెడ్డి సందర్శించారు. ఇటీవల కురిసిన వర్షాలకు తడిసిన ధాన్యం రాసులను పరిశీలించారు. రైతులను పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా దాదాపు మూడు వేల టన్నుల ధాన్యం అకాల వర్షాలకు తడిసిపోయాయని, వర్షాలకు పంట పొలాలు మునిగి రైతులకు కొన్ని వందల ఎకరాలు నష్టం కలిగించిందని, వర్షాలకు పంట పొలాలు మునిగి రైతులకు కొన్ని వందల ఎకరాలు నష్టం కలిగించిందని, స్థానిక ఎమ్మెల్యే



పైళ్ల శేఖర్‌రెడ్డి వ్యవసాయ మార్కెట్ అధికారులు అకాల వర్షాల సూచన మేరకు టార్పలిన్ కవర్స్‌ను ఏర్పాటు చెయ్యకుండా రైతుల పట్ల నిర్లక్ష్యం వహించారని ఆరోపించారు. వర్షాలకు పంటలు దెబ్బతిని నష్టపోయిన రైతులకు ప్రభుత్వం పరిహారం అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు సుర్కంటి జంగారెడ్డి, కిసాన్ మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్‌మోహన్‌రెడ్డి, సర్పంచు రత్నం కృష్ణ, ఉప సర్పంచు చంద్రయ్య, బిజెపి అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ, నాయకులు పోటోళ్ల శ్యామ్‌గౌడ్, సతీష్ నాయక్, ఆంజనేయులు, సురేష్‌రెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, రైతులు బస్వయ్య, రాజు, లక్ష్మమ్మ, చంద్రమ్మ, రాములు, దశరథరెడ్డి, వెంకటస్వామి, జిట్ట కృష్ణారెడ్డి తదితరులున్నారు.

## జిల్లాలో ధాన్యం కొనుగోళ్లను మరింత వేగవంతం చేయాలి : సిపిఎం

చౌటుప్పల్, ఏప్రిల్ 27 (ప్రభాతవార్త)

యాదాద్రి భువనగిరి జిల్లాలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను మరింత వేగవంతం పెంచి రైతులు తీసుకువచ్చిన ధాన్యంను యుద్ధ ప్రాతిపదికన కొనుగోలు చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ డిమాండ్ చేశారు. స్థానిక కందాల రంగారెడ్డి స్మారక భవన్‌లో గురువారం జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అకాల వర్షాలకు తడిసిన ధాన్యం మూలంగా రైతులు ఇబ్బందులకు గురౌతున్నారని, ప్రభుత్వం ఎలాంటి షరతులు లేకుండా పూర్తి స్థాయిలో ధాన్యంను కొనుగోలు చేయాలన్నారు. రైతుల పక్షాన సిపిఎం నిరంతరం వారి సమస్యల పరిష్కారం కోసం పాటుపడుతుందన్నారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి



గంగదేవి సైదులు, జిల్లా కమిటీ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి, రాగీరు కిష్టయ్య, తడక మోహన్, చీరిక సంజీవరెడ్డి, పలెల మధుకృష్ణ, అంతటి అశోక్, ఎంపిటిసి చెన్నబోయిన వెంకటేశం, చింతల సుదర్శన్, బోదాసు వెంకటేశం, కొండె శ్రీశైలం, బాలరాజు, చీరిక అలివేలు, ఇట్టగోని శేఖర్ తదితరులున్నారు.

## రైతులకు మంచినీటి వసతి ఏర్పాటు

బీబీనగర్, ఏప్రిల్ 27 (ప్రభాతవార్త)



బీబీనగర్ మండలం కొండమడుగు గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతుల కోసం మంచినీటి చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు బిఆర్ఎస్ నాయకులు వాకిటి చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. గురువారం కొనుగోలు కేంద్రం వద్ద రైతుల కోసం ఆయన ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడుతూ రైతులు వేసవి తాపానికి గురి కాకుండా మంచినీటి సౌకర్యం కల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి వాకిటి గణేష్‌రెడ్డి, సింగిల్‌విండో మాజీ చైర్మన్ వాకిటి సంజీవరెడ్డి, బాషబోయిన పెంటయ్య, జలిల్ల అంజయ్య, కడెం జంగయ్య, చీర ఐలయ్య, శ్రీనురెడ్డి, ఎల్లారెడ్డి, బాలనర్సింహ, పాండురంగం, మీరాల మహేష్, కడెం కిరణ్‌కుమార్, అనిల్ తదితరులున్నారు.

## తడిసిన ధాన్యంను ప్రభుత్వం కొనుగోలు చేయాలి


సంస్థాన్‌నారాయణపురం, ఏప్రిల్ 27 (ప్రభాతవార్త)



ఇటీవల కురిసిన వర్షాలకు తడిసిన ధాన్యం రాసులను గురువారం సిపిఎం ప్రతినిధులు గుడిమల్కాపురంలోని కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా తడిసిన ధాన్యంను చూసి వాటి వివరాలను తెలుసు కున్నారు. అకాల వర్షాలకు పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని, విక్రయించ కునేందుకు కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యంను ఎలాంటి షరతులు లేకుండా ప్రభుత్వమే కొనుగోలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిలా కార్యదర్శివర్గ సభ్యులు దోనూరి నర్సిరెడ్డి, గుంటోజు శ్రీనివాసచారి, తుమ్మల నర్సిరెడ్డి, మల్లేపల్లి లలిత, సుర్వి కిరణ్, మల్లేపల్లి దుర్గారెడ్డి, సుర్కంటి మహేందర్‌రెడ్డి, ఆరుట్ల శంకరయ్య, మండలోజు విశ్వనాదం తదితరులున్నారు.

## బిజెపి మండల అధ్యక్షుడుగా కొరిమి ఓంకారం

చండూరు, 27ఏప్రిల్,(ప్రభాతవార్త):



బిజెపి మండల పార్టీ అధ్యక్షుడుగా ఉడతాలపల్లి గ్రామ సర్పంచ్ కొరిమి అలివేలు ఓంకారం ఎన్నికయ్యారు. ఈ మేరకు ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు కంకణాల శ్రీధర్‌రెడ్డి గురువారం నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఓంకారం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం నూతన అధ్యక్షుడు ఓంకారం మాట్లాడుతూ మండలంలోని అందరి సహకారంతో పార్టీ అభివృద్ధికి పాటుపడతానని అన్నారు.పార్టీ నియమనిబంధనలకు అనుగుణంగా నడుచుకుంటూ పని చేస్తానని తన ఎన్నికకు సహకరించిన మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షుడు కాసాల జనార్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పంట పొలాలను పరిశీలించిన జడ్పి సిఈఓ

అర్వపల్లి 27 (ప్రభాతవార్త)



వడగండ్ల వానతో నష్టపోయిన వరి పొలాలను సూర్యాపేట జిల్లా జడ్పి సిఈఓ సురేష్‌కుమార్ గురువారం పరిశీలించారు. మండల పరిధిలోని కోమటిపల్లి గ్రామంలో వరి పంటను పరిశీలించి రైతులతో మాట్లాడారు. ఆయన వెంట ఎంపిడిఓ ఉమేష్, ఎంపిఓ ఉపేందర్‌రావు, గ్రామ సర్పంచ్ జాల నర్సయ్య, ఏఈఓ సత్యం, రైతులు తదితరులు ఉన్నారు.

# ఆకాల వర్షంతో నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

తుంగతుర్తి 27 ప్రభాతవార్త

ఆకాల వర్షాలకు నష్టపోయిన రైతులకు పూర్తిస్థాయిలో నష్టపరిహారం చెల్లించాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా అన్నారు. గురువారం మండల కేంద్రంలో పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ రాంప్రసాద్‌కు అందజేసి మాట్లాడారు. ఈ యాసంగి సీజన్‌లో ఆకాల వర్షంతో పంట నష్టపోవడం ఇది రెండోసారి అని అన్నారు. గత నెలలో జరిగిన పంట నష్టపోయిన రైతులందరికి ఎకరాకు 10 వేల నష్టపరిహారం చెల్లిస్తామన్న ప్రభుత్వం ఇంతవరకు చెల్లించలేదని అన్నారు. కమిటీలు సర్వేలు నివేదికల పేరుతో ఆలస్యం చేయకుండా నష్టపోయిన ప్రతి రైతుకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. వరి ఎకరాకు 20 వేల చొప్పున, పండ్ల తోటలకు ఎకరాకు 50 వేల చొప్పున చెల్లించాలని కోరారు. ఈ ఆకాల వర్షాలకు మామిడి, మిర్చి, మొక్కజొన్న తోటలకు తీవ్ర నష్టం ఏర్పడడంతో



రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు జరగక రైతులు అష్టకష్టాలు పడుతున్నారని అధికారులు వెంటనే స్పందించి తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని అన్నారు. గత రెండు రోజుల నుండి వర్షంతో పాటు వడగండ్లు కురవడంతో కోయని వరి పంటకు తీవ్ర నష్టం వాటిల్లిందని అన్నారు. ఆరుగాలం శ్రమించి పండించిన పంట చేతికొచ్చే దశలో రైతులు కాపాడలేని స్థితిలో ఉన్నారని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే ఇప్పటి వరకు ఆకాల వర్షాలకు నష్టపోయిన రైతులను పరామర్శించకపోవడం పట్ల ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫసల్ భీమా యోజన పథకం అమలు చేసి ఉంటే రైతులకు న్యాయం జరిగి ఉండేదని అన్నారు, ఇప్పటికైన అధికారులు స్పందించి వెంటనే తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతుకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు గాజుల మహేందర్, నాయకులు ఉప్పుల లింగయ్య, పెండెం యాదగిరి, నారాయణదాసు నాగరాజు, అంబటి రమేష్, కత్తుల నరేష్, సుధాకర్, లతీఫ్, అజిత్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## సిసిరోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

కొండమల్లేపల్లి, ఏప్రిల్ 27 ప్రభాతవార్త



మండలపరిధిలోని చిన్నఅడిశర్లపల్లి గ్రామంలోని బుడ్డోనితండాలో ఎస్‌డిఎఫ్ నిధులు రూ.5లక్షలతో సిసి రోడ్డు నిర్మాణానికి సర్పంచ్ గడ్డం శ్రీరాములు, బిఆర్ఎస్ నాయకులతో కలిసి గురువారం కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో దశలవారీగా సిసిరోడ్లు, అండర్ డ్రైనేజీ పనులు పూర్తి చేస్తామన్నారు. గ్రామాభివృద్ధికి పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ మంగ్యానాయక్, పంచాయితీ కార్యదర్శి సరస్వతి, బిఆర్ఎష్ నాయకులు రావుల పెంటయ్య, రావుల సత్యనారాయణ, కూరసిద్ధ, పిల్లి వెంకటయ్య, గడ్డం నగేష్; కృష్ణయ్య, కూర దేవేందర్, జగ్రుభావోజీ, బీమా నాయక్, రమేష్, మంగ్లా, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్‌తోనే దేశ అభివృద్ధి సాధ్యం

తుంగతుర్తి 27 ప్రభాతవార్త



సిఎం కెసిఆర్‌తోనే దేశ అభివృద్ధి సాధ్యమని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే నివాసంలో బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. తెలంగాణ స్వాప్నికుడు గులాబి దళపతి సిఎం కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం సస్యశ్యామలంగా మారిందన్నారు. 60 సంవత్సరాల వలస పాలనలో వివక్షతకు గురైన తెలంగాణ స్వరాష్ట్రంలో సిఎం కెసిఆర్ ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందుతున్నాయన్నారు. రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు సంసిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు నల్లు రామచంద్రారెడ్డి, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు గోపగాని శ్రీనివాస్‌గౌడ్, నాయకులు పులుసు వెంకటనారాయణగౌడ్, గుండగాని దుర్గయ్యగౌడ్, ఎల్లబోయిన భిక్షం, కటకం సూరయ్య, పూసపెల్లి శ్రీనివాస్, బత్తుల జలందర్, గునిగంటి సంతోష్, తడకమల్ల రవికుమార్, వీరబోయిన రాములు, మద్దెల వీరయ్య, కొండగడుపుల వెంకటేష్, బొంకూరి జలందర్, మల్లెపాక శీను, బొంకూరి ఎల్లయ్య, బొంకూరి నాగయ్య, మల్లెపాక వెంకన్న, ఎర్ర రమేష్, మరికంటి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ కాంగ్రెస్ సోషల్ మీడియా కో ఆర్డినేటర్‌గా రామడుగు నవీన్

తుంగతుర్తి 27 ప్రభాతవార్త



తుంగతుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్‌గా తుంగతుర్తి మండలం వెలుగుపల్లి గ్రామానికి చెందిన రామడుగు నవీన్ నియామకం అయ్యారు. ఈ మేరకు బుధవారం తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సోషల్ మీడియా స్టేట్ కో ఆరిఎడనేటర్ పెట్టెం నవీన్ నియామకపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తానే సోషల్ మీడియా వేదికలపై కాంగ్రెస్ సిద్ధాంతాలను, భావజాలాన్ని బలంగా చాటడంలో తన వంతు కృషి చేస్తానని అన్నారు. తన ఎన్నికకు సహకరించిన మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కొప్పుల వేణారెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి గుడిపాటి నర్సయ్యకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను సోషల్ మీడియా ద్వారా మరింత బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లి నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.


# రైతులు ఆందోళన చెందవద్దు

### అన్ని విధాల అండగా ఉంటాం

### సల్కునూరు సహకార సంఘం ఛైర్మన్ స్ఫురధర్ రెడ్డి

వేములపల్లి, ఏప్రిల్ 27 ప్రభాతవార్త

యాసంగి సీజన్‌లో రైతులు పండించిన ప్రతి ధాన్యంపు గింజను ప్రభుత్వం కొనుగోలుచేసి మద్దతు ధర చెల్లిస్తుందని వాతావరణ మార్పులతో రైతులు ఎవరు ఆందోళన చెందవద్దని అన్ని విధాల అండగా ఉండి అవసరమైన చర్యలు తీసుకుంటామని సల్కునూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఛైర్మన్ గడ్డం స్ఫురధర్ రెడ్డి అన్నారు. గురువారం సల్కునూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో సీత్యాతండాలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ధాన్యం కొనుగోలు కేంద్రంలోని రైతులతో ముచ్చటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతులు కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు కాంటాలు వేసి మిల్లులకు ఎగుమతి చేస్తున్నామని, రైతుల ప్రయోజనాలు ఎలాంటి పొరపాట్లు జరగకుండా అవసరమైన చర్యలు తీసుకోవడం జరిగిందని ఎవరు ఆందోళన చెందకుండా కొనుగోలు కేంద్రంలో ధాన్యాన్ని తీసుకువచ్చి ప్రభుత్వం అందించిన మద్దతుధర పొందాలని సూచించారు. అకాల వర్షంతో తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారు. రైతులకు



అందుబాటులో ఉండి అవసరమైన మేరకు సహాయ సహకారాలు అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇప్పటివరకు ధాన్యం కొనుగోలు కేంద్రంలో పేరుకుపోయిన ధాన్యాన్ని ఉన్నతాధికారులతో మాట్లాడి ఎగుమతి చేస్తున్నట్లు తెలిపారు. ఈకార్యాక్రమంలో సహకర సంఘం డైరెక్టర్లు పళ్ల బిక్షం, రమావత్ రమ, హరికృష్ణ నాయక్, సంఘం కార్యదర్శి వాకిటి నరేష్‌తో పాటు రైతులు హమాలీ కార్మికులు పాల్గొన్నారు.

## రసవత్తరంగా మహిళల కోలాట పోటీలు

మఠంపల్లి ఏప్రిల్ 27 ప్రభాతవార్త



శుభవార్త చర్చి తిరునాళ్ల సందర్భంగా మఠంపల్లి మండలకేంద్రంలో శుభోదయ యువజనసంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండు తెలుగు రాష్ట్రాల స్థాయి కోలాట పోటీలు గురువారం రసవత్తరంగా కొనసాగాయి. శుభావార్త చర్చి ఫాదర్ మార్టిన్ పసల, మఠంపల్లి ఎస్ఐ ఇరుగు రవి ఈ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చర్చి తిరునాళ్ల సందర్భంగా ఇంత గొప్పగా కోలాట పోటీలు ఏర్పాటుచేసి నిర్వహిస్తున్న శుభోదయ యువజన సంఘం సభ్యులకు అభినందనలు తెలిపారు. ప్రశాంత వాతావరణంలో పోటీలు నిర్వహించుకోవాలనిఅన్నారు. ఈ సందర్భంగా కమిటి సభ్యులు మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల నుండి ఈ పోటీలకు సుమారు 40 టీంలు వచ్చాయని, గెలుపొందిన విజేతలకు బహుమతులందజేయడం జరుగుతుందని, పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్క టీంకు ప్రోత్సాహక బహుమతులు, మెమోంటోలు అందజేయడం జరుగుతుందని, పోటీలు అర్ధరాత్రికి ముగుస్తాయని వారన్నారు. శుక్రవారం నుండి రెండు తెలుగు రాష్ట్రాల స్థాయి గొర్రె పొట్టేళ్ల బలప్రదర్శన పోటీలు జరుగుతాయని వారన్నారు. ఈ కార్యక్రమాలలో మాజీ సర్పంచ్ ఆదూరి స్రవంతి కిశోర్‌రెడ్డి, చిన్నపరెడ్డి, ఆంతోని రెడ్డి, బాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## మట్టపల్లి శ్రీలక్ష్మినరసింహస్వామి కళ్యాణోత్సవాల నిర్వహణపై సమీక్ష

మఠంపల్లి ఏప్రిల్ 27 ప్రభాతవార్త



మట్టపల్లి శ్రీలక్ష్మినరసింహస్వామి తిరుకళ్యాణ మహోత్సవాల సందర్భంగా మే 3వ తేదినుండి 8వ తేది వరకు జరగనున్న కళ్యాణోత్సవాల నిర్వహణపై గురువారం హుజూర్‌నగర్ ఆర్డీవో వెంకారెడ్డి అధ్యక్షతన వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు, సిమెంట్ ఫ్యాక్టరీల యాజమాన్యం, పోలీస్‌శాఖ, అన్నదాన సత్ర కమిటిలసభ్యులు, ఆలయ పాలకవర్గం వారికి సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ శాఖల వారు చేయవలసిన పనులు, పార్కింగ్ నిర్వహణ, కళ్యాణోత్సవాలకు రానున్న భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు తదితర అంశాలపై ఆయా శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి కళ్యాణోత్సవాలుఘనంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మఠంపల్లి తహసిల్దార్ సాయగౌడ్, ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, హుజూర్‌నగర్ సిఐ రామ లింగారెడ్డి, మఠంపల్లి ఎస్ఐ ఇరుగు రవి, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, అన్నదాన సత్ర కమిటిల సభ్యులు పాల్గొన్నారు.

# నిరుద్యోగుల పక్షాన పోరు సాగిస్తున్న కాంగ్రెస్

## నేడు నల్లగొండలో నిరుద్యోగ ఉద్యమ సభ

## టిఎస్‌పిఎస్‌సి బోర్డు రద్దుకు డిమాండ్

## సభకు హాజరుకానున్న కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు

*నడిగూడెం, ఏప్రిల్ 27 ప్రభాతవార్త*

ప్రజా సమస్యలపై పోరు సాగిస్తున్న కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగుల సమస్యలపై కూడా పోరుకు సిద్ధమవుతుంది. దేశంలో కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్ర నిర్వహించి పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపారు. జోడో యాత్రకు మంచి స్పందన లభించింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ఎండగడుతూ ప్రజలను చైతన్యపరుస్తూ రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్ర చేపట్టి పూర్తి చేశారు. ఈ నేపథ్యంలో టిపిసిసి మరో అడుగు ముందుకేసి హాత్ సే హాత్ జోడో యాత్ర చేపట్టింది. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో హాత్ సే హాత్ జోడో యాత్ర పూర్తి అయింది. టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క నిర్వహిస్తున్న యాత్రకు ప్రజల నుండి స్ప ందన లభిస్తుంది. గ్రామాల్లో ప్రజలను చైతన్యపరుసు ్తన్నారు. పార్టీ కేడర్‌లో జోష్ నింపుతున్నారు. ఎన్నికలు సమీపిస్తుండడంతో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం కూడా అనేక కార్యక్రమాలకు పిలుపునిస్తూ కేడర్‌ను మేల్కొలుపుతుంది. ప్రజల ముందుకు వెళ్తుంది. పార్టీకి పూర్వ వైభవం తేవాలని, రాష్ట్రంలో అధికారం హస్తగతం చేసుకోవాలని కాంగ్రెస్ ప్రయత్నిస్తుంది. ఈ క్రమంలో ప్రస్తుతం రాష్ట్రంలో చోటుచేసుకుంటున్న పరిణామాల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగుల పక్షాన ఉద్యమానికి సిద్ధమైంది. టిఎస్‌పిఎస్‌సి ప్రశ్నాపత్రాల లీకేజి విషయంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టింది. టెన్త్ ప్రశ్నాపత్రాల లీకేజిలపై నిరసనలు చేపట్టి విద్యార్థులకు, నిరుద్యోగులకు న్యాయం చేయాలని డిమాండ్ చేసింది. టిఎస్‌పిఎస్‌సి పేపర్ల లీకేజిలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని, టిఎస్‌పిఎస్‌సి బోర్డు రద్దు చేశాకే పరీక్షలు నిర్వహించాలని కాంగ్రెస్ ఆందోళనలు చేపట్టింది. నిరుద్యోగులను ఏకం చేసి ఆందోళనలో భాగస్వామ్యం చేసింది. మరోమారు ఈ నెల 24 నుండి కాం గ్రెస్ నిరుద్యోగ ఉద్యమం చేపట్టింది. 24న ఖమ్మంలో ఈ కార్యక్రమాన్ని టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ప్రారంభించి జరిగిన సభలో మాట్లాడారు. ఈ నెల 28న నల్లగొండలోని మహాత్మ గాంధీ విశ్వవిద్యాలయం నుండి పోరు, నిరసనలు ప్రారంభించనుంది. మహాత్మ గాంధీ యూనివర్సిటీ విద్యార్థులను భాగస్వామ్యం చేసి నిరసన కార్యక్రమాలు చేపట్టి నిరుద్యోగులకు బాసటగా నిలిచి వారికి న్యాయం జరిగేంత వరకు కాంగ్రెస్ పోరు సాగించనుంది. ఈ నెల 28న నల్లగొండలోని రామగిరి సెంటర్‌లో ఉన్న మాజీ ఎంపి సర్దార్ చకిలం శ్రీనివాసరావు విగ్రహానికి టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, పలువురు కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించనున్నారు. సాయంత్రం మహాత్మ గాంధీ యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన నిరుద్యోగ ఉద్యమ సభలో పాల్గొని మాట్లాడుతారు. ఈ సభకు ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొననున్నారు. ఎంపిలు నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, సిఎల్‌పి నేత మల్లు భట్టివిక్రమార్క, మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి, పలువురు సీనియర్ నాయకులు ఈ సభకు హాజరు కానున్నారు. ముందుగా ఈ నెల 21న కాంగ్రెస్ నిరుద్యోగ ఉద్యమ సభ నిర్వహించాల్సి ఉంది. తమకు సమాచారం లేదని నల్లగొ ండ ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధిష్టానానికి లేఖ రాశారు. దీంతో సదరు సభను అధిష్టానం 28వ తేదీకి వాయిదా వేసిన సంగతి తెలిసిందే. 24న ఖమ్మం, 26న ఆదిలాబాద్, 28న నల్లగొండ, 30న మహబూబ్‌నగర్, మే 1వ తేదీన రంగారెడ్డి జిల్లాలో కాంగ్రెస్ నిరుద్యోగ ఉద్యమ సభలను నిర్వహించాలని కాంగ్రెస్ అధిష్టానం షెడ్యూల్ తయారు చేసింది. ఈ క్రమంలోనే నిరుద్యోగ ఉద్యమ సభలు కొనసాగుతున్నాయి. టిఎస్‌పిఎస్‌సి పేపర్ల లీకేజితో రాష్ట్రంలో సుమారు 30 లక్షల మంది అభ్యర్థులు ఎంతో నష్టపోయారు. ప్రభుత్వం పరీక్షలను రద్దు చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగ ఉద్యమానికి శ్రీకారం చుట్టింది. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే నిరుద్యోగుల పక్షాన నిలబడి న్యాయం చేస్తామని నిరుద్యోగ సమస్య నిర్మూలనకు కృషి చేస్తామని కాంగ్రెస్ నాయకులు హామీ ఇస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగ సమస్య పరిష్కారంలో పూర్తిగా విఫలమయ్యాయని కాంగ్రెస్ నాయకులు అంటున్నారు. ప్రభుత్వ వైఫల్యాలపై తీవ్రంగా పోరాడాలని కాంగ్రెస్ నాయకులు ముందుకు సాగుతున్నారు. ఇంటికొక ఉద్యోగం ఇస్తామని కెసిఆర్ ఇచ్చిన హామీ అమలు చేయలేదంటున్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ప్రకటించి మొండిచెయ్యి చూపిందన్నారు. రోజు రోజుకు నిరుద్యోగ సమస్య పెరుగుతుంది. నోటిఫికేషన్లు జారీ చేసినప్పటికీ ప్రశ్నాపత్రాలు లీకవుతుండడంతో వేలాది రూపాయలు వెచ్చించి కోచింగ్‌లు తీసుకున్న అభ్యర్థులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఎంతో కష్టపడి చదివిన చదువుకు సార్ధకత లేకుండా పోతుందని ఆవేదన చెందుతున్నారు. టిఎస్‌పిఎస్‌సి ప్రశ్నాపత్రాల లీకేజి విషయంపై సిబిఐతో పూర్తి స్థాయిలో విచారణ జరిపించాలని, అందుకు భాద్యులైన వారిని కఠినంగా శిక్షించాలని మరోసారి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కాంగ్రెస్ నాయకులు అంటున్నారు. ఏది ఏమైనప్పటికీ కాంగ్రెస్ నిరుద్యోగ ఉద్యమంలో భాగంగా ఈ నెల 28న నల్లగొండలో ప్రారంభించే కార్యక్రమంలో పెద్ద ఎత్తున విద్యార్థులను భాగస్వామ్యం చేసి ప్రభుత్వం కళ్ల తెరిపించేలా నిరుద్యోగులకు న్యాయం జరిగేలా పోరు సాగించాలని కాంగ్రెస్ పార్టీ కంకణం కట్టుకుంది. ఖమ్మం, ఆదిలాబాద్ జిల్లాలలో జరిగిన నిరుద్యోగ ఉద్యమ సభకు మంచి స్పందన రావడంతో నల్లగొండలో కూడా సభను విజయవంతం చేసేలా కాంగ్రెస్ నాయకులు పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతున్నారు. నిరుద్యోగులకు అండగా నిలిచేందుకు, వారి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు పోరు సాగిస్తున్నారు.

# ముత్తినేని శ్రీనుకు న్యాయం చేయాలి

*తిరుమలగిరి 27 ప్రభాతవార్త*

తిరుమలగిరి మండలంలోని జలాల్‌పురం గ్రామానికి చెందిన ముత్తినేని శ్రీనుకు ఉండబడిన భూమిని ఇప్పించాలని తుంగతుర్తి నియోజకవర్గ బిజెపి ఇన్‌చార్జి కడియం రామచంద్రయ్య అన్నారు. గురువారం నాడు మండల కేంద్రంలోని ముత్తినేని శ్రీను కుటుంబ సభ్యులతో పోలీస స్టేషన్ వద్ద నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు గ్రామాలలో కూడా కబ్జాకు తెగబడి ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని జలాల్‌పురం గ్రామానికి చెందిన ముత్తినేని శ్రీను అనే వ్యక్తికి



11 ఎకరాల 20 గుంటలు భూమి ఉండగా ఆ గ్రామానికి చెందిన వ్యక్తులు తమదిగా భావించి అధికార పార్టీ నాయకులు భయ భ్రాంతులకు గురి చేయడంతో శ్రీను ఆత్మహత్య చేసుకున్నాడని ఆయన తెలిపారు. ఈ విషయంపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడానికి వస్తే పట్టించుకోవడం లేదని ఆయన ఆరోపించారు. ప్రాణపాయ స్థితిలో చికిత్స పొందుతున్న బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని వారిపై కేసు నమోదు చేసి చట్టపరంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. శ్రీను కుటుంబానికి బిజెపి పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో బిజెపి నాయకులు దీనదయాళ్, యాద గిరి, సోమన్న, బంగారు స్వామి, సంతోష్‌నాయక్, శ్రీను కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

# పంట నష్టం నమోదును పారదర్శకంగా చేయాలి : డిఏఓ

*నాగారం 27 ప్రభాతవార్త*



మండల పరిధిలోని వ్యవసాయ విస్తరణ అధికారులు పంట నమోదు పారదర్శకంగా చేయాలని జిల్లా వ్యవసాయ అధికారి రామారావునాయక్ అన్నారు. బుధవారం వార్త పత్రికల్లో ఏఈఓపై వచ్చిన వార్త కథనానికి స్పందించి గురువారం వర్ధమానుకోట, మాచిరెడ్డిపల్లి గ్రామాలలో ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధుల పట్ల అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పంట నష్టపోయిన రైతులు అధికారులను సంప్రదించి పంట నష్టం నమోదు చేయించుకోవాలని సూచించారు. ఆయన వెంట మండల వ్యవసాయ అధికారి గణేష్, ఏఈఓలు వసిమా, వెంకట్‌రెడ్డి, రైతులు తదితరులు ఉన్నారు.

# విగ్రహాల ఆవిష్కరణ

*దేవరకొండ 27ఏప్రిల్,ప్రభాతవార్త:*



తొలి స్వాతంత్ర సమరయోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని తెలంగాణ గౌడ గీతా సంఘాల సమన్వయ కమిటి జిల్లా చైర్మన్ డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. బుధవారం దేవరకొండ మండలం తాటికొల్లు గ్రామ పంచాయితిలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ,బొమ్మగాని ధర్మభిక్షం విగ్రహాన్ని విగ్రహాన్ని ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బహుజన నాయకుల అడుగుజాడల్లో నడవాలని,వారి ఆశయ సాధనకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మికసంఘం నాయకులు చలమల అంజయ్య గౌడ్, జూలూరి ఆంజనేయులు,కోటేష్ గౌడ్,, చలమల విజయ్ గౌడ్, పల్స వీరగౌడ్, మండలాల గీత కార్మిక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే రవీంద్రకుమార్‌ను అభినందించిన ముఖ్యమంత్రి

*దేవరకొండ 27ఏప్రిల్,ప్రభాతవార్త:*

బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా హైద్రాబాద్‌లోని తెలంగాణ భవన్‌లోజరిగిన సమావేశంలో దేవరకొండ శాసన సభ్యులు , బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ ముఖ్యమంత్రి కెసిఆర్ అభినందించారు. దేవరకొండ నియోజకవర్గంలో భారీగా పార్టీలో చేరికలు, గ్రామగ్రామాన మన ప్రభుత్వం మన పథకాలు వంటి కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తున్నందుకు ముఖ్యమంత్రి కెసిఆర్ ఎమ్మెల్యే రవీంద్రకుమార్‌ను ఆవిర్భావ సభలు అభినందించారు. నియోజకవర్గంలో రవీంద్రకుమార్ గెలుపు భారీ మెజార్టీత ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.



# కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

*అర్వపల్లి 27 ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వి నియోగం చేసుకోవాలని ఎంపిపి మన్నె రేణుక లక్ష్మినర్సయ్య యాదవ్ కోరారు. గురువారం మండల పరిది లోని ఉయ్యాలవాడ గ్రామంలో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సాగర్ల బుచ్చయ్య, ఉప సర్పంచ్ శనగరపు సుశీల, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు పిట్టల నర్సయ్య, రైతు కో ఆర్డినేటర్ గుండె ఈశ్వర్, డాక్టర్ మణిరత్నం, సిహెచ్‌ఓ చరణ్ నాయక్, ఏఎన్ఎం నాగరాణి, ఆశా కార్యకర్తలు నాగమణి, బోడ సైదులు, తెలుసురు సోమయ్య, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి కూలీల రిపోర్టింగ్‌ను పెంచాలి

మిర్యాలగూడ రూరల్, ఏప్రిల్ 27 (ప్రభాతవార్త)

గ్రామాల్లో చేపడుతున్న ఉపాధి హామీ పనుల్లో పనిచేసే కూలీల సంఖ్యను పెంచాలని జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థల) కుష్బూగుప్తా అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశమందిరంలో మిర్యాలగూడ, దామరచర్ల మండలాల ఉపాధి హామీ పనులపై అధికారులు ఉపాధి హామీ సిబ్బందితో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం ఆయకట్టు ప్రాంతంలో వ్యవసాయ పనులు ముగింపు దశలో ఉన్నాయని, కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు అయా గ్రామపంచాయతీల్లో పనుల గుర్తింపు, కూలీలకు పనుల కల్పన, ఆన్‌లైన్ మస్టర్ నిర్వహణ తదితర అంశాలపై వారితో సమీక్షించి పనుల్లో వేగం పెంచాలని, పనుల నిర్వహణ పట్ల కూలీలకు అవగాహన కల్పించి నిర్దేశిత కొలతల ప్రకారం గరిష్ట వేతనం పెంపొందేలా చూడాలన్నారు. గ్రామాల్లో వనదర్శీలు, పల్లెప్రకృతివనాలు, డంపింగ్‌యార్డ్స్, వర్మీ, నాడెం కంపోస్టు షెడ్ల నిర్వహణను స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో సక్రమంగా నిర్వహించేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఎపిడి సత్యనారాయణ, ఎంపిడిఓ జానయ్య, ఇంచార్జి ఎంపిడిఓ వీరారెడ్డి, ఎపిఓలు కళావతి, నాగేశ్వర్‌రావు, టిఎలు రాజేశ్వరి, పురుషోత్తం, రేణుక, అండాలు, పంచాయతీ కార్యదర్శులు యాదవరెడ్డి, గంజి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



## వాహనాల తనిఖీ

తిరుమలగిరి 27 (ప్రభాతవార్త)



తిరుమలగిరి మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తా నాలుగు కూడలిల వద్ద గురువారం ఎస్ఐ శివకుమార్ ఆధ్వర్యంలో వాహనాలను తనిఖీ చేశారు. గంజాయి లాంటి మత్తు మారక ద్రవ్యాలు సరఫరా కాకుండా పోలీసు వారు తనిఖీలు చేస్తారని సూర్యాపేట నుండి ఇతర జిల్లాలకు అనుసంధానం ఉండడం వల్ల గతంలో గంజాయి తరలించేదని అలాంటివి పునరావృతం కాకుండా పోలీసు అనుమానం వచ్చిన వాహనాలను తనిఖీలు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ఆయన వెంట ఏఎస్ఐ జగన్‌మోహన్‌రెడ్డి, కానిస్టేబుల్ సైదులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఆర్థికసాయంగా బియ్యం అందజేత

నూతనకల్ 27 (ప్రభాతవార్త)



మండల పరిధిలోని యడవెల్లి గ్రామానికి చెందిన భయ్య(గొల్ల) బుచ్చయ్య ఇటీవల మృతి చెందారు. తుంగతుర్తి శాసన సభ్యులు గాదరి కిషోర్‌కుమార్ ఆదేశానుసారం మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గాజుల తిరుమలరావు ఆధ్వర్యంలో గురువారం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేసి ఒక క్వింటా బియ్యాన్ని ఆర్థికసాయంగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొప్పుల బాబు, రైతు బంధు కో ఆర్డినేటర్ తూముల వెంకటేశ్వర్‌రావు, గ్రామశాఖ అధ్యక్షులు బొడ్డు వెంకన్న, వార్డు సభ్యులు భయ్య లింగయ్య, గాజుల ఉపేందర్, పిఏసిఎస్ డైరెక్టర్ దాసరి బాబురావు, చైర్మెన్ తలారి భద్రయ్య, ప్రధాన కార్యదర్శి సంద జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యక్ష పోరాటాలకు సిద్ధం కావాలి

తిరుమలగిరి 27 (ప్రభాతవార్త)

ఎస్సీ వర్గీకరణకై మాదిగలు ప్రత్యక్ష పోరాటాలకు సిద్ధం కావాలని ఎంఎస్‌పి ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇన్‌చార్జి కందుకూరి సోమన్న మాదిగ అన్నారు. గురువారం మండలంలోని వెలిశాల గ్రామంలో ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ రిజర్వేషన్లకు పార్లమెంట్ ద్వారా చట్టబద్ధత కల్పించడంలో నిర్లక్ష్యం వహిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వచ్చే ఎన్నికల్లో తమ ఓటు బ్యాంకు ద్వారా తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. తమ న్యాయమైన ఎస్సీ వర్గీకరణతో పాటు సమాజంలో సామాజిక ఆర్థిక రంగాలలో వెనకబడిన ఎస్సీ, ఎస్టీ, బిసి, ముస్లిం, మైనార్టీ అగ్రవర్ణ పేదలను వికలాంగులను కలుపుకొని వచ్చే ఎన్నికల్లో బలమైన స్వతంత్ర ప్రధాన రాజకీయ పాత్ర పోషిస్తామని తెలిపారు. అనంతరం నూతన ఎంఎస్‌పి గ్రామ కమిటీలను ఎన్నుకున్నారు. గ్రామ కమిటీ అధ్యక్షులుగా ఏపూరి సమ్మయ్య, ఉపాధ్యక్షులుగా ఏపూరి మైసయ్య, ప్రధాన కార్యదర్శిగా ఏపూరి సురేష్, కార్యదర్శిగా సంపత్, ప్రచార కార్యదర్శి ఏపూరి శివాజిలు ఎన్నికయ్యారు. దీంతో పాటు ఎమ్మార్పీఎస్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఏపూరి మహేష్, ఉపాధ్యక్షులుగా ఏపూరి వెంకన్న, ప్రధాన కార్యదర్శిగా బరపటి వెంకటేష్, కార్యదర్శిగా ఏపూరి మల్లయ్యలను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో ఎంఎస్‌పి జిల్లా కమిటీ నాయకులు కందుకూరి శ్రీను, ఎమ్మార్పీఎస్ మండల కమిటీ



సీనియర్ నాయకులు, వెలిశాల గ్రామ కుల పెద్దలు ఏపూరి అవిలయ్య, ఏపూరి యాకన్న, బరపాటి మైసయ్య, వెంకన్న, విజయ్, ఎల్లయ్య, సురేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ నిరసన ర్యాలీ విజయవంతం చేయాలి

నకిరేకల్, ఏప్రిల్ 27, (ప్రభాతవార్త):

నేడు టిపిసిసి ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా కేంద్రంలో మహాత్మా గాంధీ యూనివర్సిటీలో టిఎస్‌పిఎస్‌సి లీకేజీతో నిరుద్యోగుల గోసపై, 10వ తరగతి ప్రశ్నాపత్రాలు లీకేజీ, ఉద్యోగ కల్పనలో ప్రభుత్వం విఫలంపై నిరుద్యోగులకు కాంగ్రెస్ పార్టీ భరోసా కల్పించడానికి నిర్వహిస్తున్న నిరుద్యోగ నిరసన ర్యాలీని జయప్రదం చేయాలని కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి దైదరవీందర్ అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, మరియు కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర ముఖ్య నాయకులు హాజరవుతున్నారు. కావున రామన్నపేట, చిట్యాల, నార్కట్‌పల్లి, కట్టంగూర్, నకిరేకల్, కేతేపల్లి మండలాల నిరుద్యోగ యువకులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంపై చేసే పోరాటానికి భాగస్వాములై నిరుద్యోగ నిరసన ర్యాలీ విజయవంతం చేయాలని కోరారు.



## సామాజిక విధులలో లింగ వివక్షత చూపరాదు

నూతనకల్ 27 (ప్రభాతవార్త)



సామాజిక విధులలో బాలికల పట్ల లింగ వివక్షత చూపుతూ వారిని వంటింటికే పరిమితం చేయకూడదని ఎంబి ఫౌండేషన్ మండల బాధ్యులు చిప్పలపల్లి రవి అన్నారు. గురువారం మండల పరిధిలోని బక్కహెలం తండాలో ఐసిడిఎస్ ఎంబి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కిశోర బాలికల కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ ఇంటి వంట, కుట్లు, అల్లికల పనులు కేవలం బాలికలు మహిళలు నేర్చుకోవాలని పురుషులు నేర్చకోరాదని విషయం మనం కల్పించుకున్న ఒక అపోహ మాత్రమే అని అన్నారు. సమాజంలో పాతుకుపోయిన ఆర్థిక సామాజిక సాంఘిక పరమైన కట్టుబాట్లను కూకటి వేళ్లతో పెకిలించాలని అన్నారు. స్త్రీ పురుషులలో అనేక సామర్థ్యాలు గుర్తించి తగిన అవకాశాలు కల్పించి ఇంటా బయట సమాజ నిర్వహణలో రాజకీయ కార్యకలాపాలలో లింగ వివక్షత లేకుండా సమానత్వం సాధించాలని తెలిపారు. సాంఘీక కుల, మత సాంస్కృతికపరమైన ఆంక్షలు విధించడం వలన మహిళలు ఎంతో అన్యాయం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగనివాడి టీచర్లు గుగులోతు లీల, గుగులోతు భారతి, కిషోర్ బాలికల ప్రతినిధులు గుగులోతు ప్రమీల, సరస్వతి, చంద్రావతి, లావణ్య, రోజా, లిఖిత, రక్షిత, లలిత, శిరీష, జ్యోతిక తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణా

చింతపల్లి,27ఏప్రిల్,(ప్రభాతవార్త):



పరిమిషన్ల పేరుతో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నారని, గ్రామ పంచాయితీపాలక వర్గం తీర్మానం లేకుండా ప్రజా ప్రతినిధులకు ఎటువంటి సమాచారం లేకుండా అక్రమంగా టిప్పర్ల ద్వారా కిష్టరాయినిపల్లి ప్రాజెక్టుకు వందల సంఖ్యల వాహనాలలో ఇసుకను తరలిస్తూ భూగర్భ జలాలు అడుగంటిస్తున్నారని చింతపల్లి మండల పరిధి అనాజిపురం గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా ఇసుకను తరలించడంవల్ల వాగు సమీపంలో ఉన్నబోర్లు,బావులు పంట పొలాలకు భారీ నష్టం వాటిల్లుతుందని , తక్షణమే ఇసుక రవాణాను నిలిపివేయాలని చింతపల్లి మండల తహసీల్దార్‌కు గ్రామ రైతులు విజ్ఞప్తిచేస్తున్నారు. ఈ ఇసుక రావాణాను అడ్డుకోవడానికి గ్రామస్తులు ప్రయత్నించగా పోలీస్ అధికారులు కాంట్రాక్టర్లతో కుమ్మక్కై రైతులపై దురుసుగా ప్రవర్తిస్తూనత బెదిరింపులకు పాల్పడుతున్నారని వాపోయారు. తక్షణమే జిల్లా అధికార యంత్రాంగం స్పందించి గ్రామ ప్రజల సమస్యను పరిష్కరించాలని వారు విజ్ఞప్తి చేశారు.



# 5 సంవత్సరాల లోపు పిల్లలని అంగన్‌వాడీ కేంద్రానికి పంపించాలి

హాలియా, ప్రభాతవార్త, ఏప్రిల్ 27:

5 సంవత్సరా లలోపు పిల్లలనీ అంగన్‌వాడీ కేంద్రానికి పంపించాలని సీడీపీవో గందం పద్మావతి అన్నారు. గురువారం అనుముల ప్రాజెక్టు పరిధిలోని వంగవానికుంటతండా అంగన్‌వాడీ కేంద్రంలో ప్రీ స్కూల్ గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ సమగ్ర శిశు అభివృద్ధి సేవా పథకం ద్వారా ప్రీ స్కూల్ విద్య అతి ముఖ్యమైనదని, పిల్లల సర్వతో ముఖాభివృద్ధికి పునాదని, ఈసేవ ద్వారానే ఏర్పడుతుందన్నారు. 5 సంవత్స రాల లోపు పిల్లలనీ అంగన్‌వాడీ కేంద్రానికి పంపించడం దార్వరా పిల్లల సమగ్ర వికాసం, శారీరక, సాంఘీక, మానసిక సృజనాత్మకత ఉద్వేగ అభివృద్ధి, బాషాభివృద్ధి ఇవన్నీ అంగన్‌వాడీలో నిర్వహించే ప్రీ స్కూల్ విద్య



ద్వారా పిల్లలకు అందుతాయన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ కె.రమాదేవి, ఏడబ్ల్యూటీ ఎన్.సునీత, జ్యోతి, ఏడబ్ల్యూహెచ్ కమల, పిల్లల తల్లి తండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# పీఆర్‌టీయు మండల అధ్యక్షుడు రవికి సన్మానం

హాలియా, ప్రభాతవార్త, ఏప్రిల్ 27:



అనుముల మండల పీఆర్‌టీయు టీఎస్ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన గుర్రం రవిని అనుముల మండల పీఆర్‌టీయు సంఘం ఆధ్వర్యంలో గురువారం ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా సంఘం సభ్యులు రవిని శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. అనుముల మండల ప్రధాన కార్యదర్శి మంచికంటి మధు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు కొల్లు శ్రీనివాస్‌రెడ్డి, బాణావత్ నక్రునాయకన, జిల్లా బాధ్యులు సైదులురావుగౌతమ్, పాపిరెడ్డి, సుబ్బారావు, చంద్రుడునాయక్, దుర్గాప్రసాద్, పుల్లారెడ్డి, నెమలి వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్, అహ్మద్, సైదిరెడ్డి, బాణావత్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ప్రభుత్వంపై మరో పోరాటానికి నాంది పలకాలి

హుజూర్‌నగర్ ఏప్రిల్ 27 ప్రభాతవార్త

మేడే అంటే ప్రపంచ కార్మికుల పండుగ అని ఒక చారిత్రాత్మక విశిష్టత సంతరించుకుంది. మేడే అని వేతనాల కోసం, 8 గంటల పనిదినాల కోసం దోపిడిపై ఎదురు తిరిగి పోరాడిన ఎందరో కార్మికులు నేలకొరిగిన రోజు. ఇప్పటికీ కార్మిక హక్కులను హరించే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంపై మరో పోరాటానికి నాంది పలకాలని టిఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి కోరారు. హుజూర్‌నగర్‌లో మున్సిపల్ కార్మికుల ముఖ్య సమావేశంలో రోషపతి మాట్లాడుతూ ఈనాడు పెరుగుతున్న నిత్యావసర ధరలకనుగుణంగా కార్మికుల కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, కే ం ద్ర ప్రభుత్వం చట్టాల సవరణపేరుతో కార్మిక చట్టాల్ని రద్దు చేసేదానిపై పోరాటం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కూడా స్పందించాలని వివిధ డిమాండ్లతో మే 1వ తేదీన కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని, అన్ని రంగాల కార్మికులు పాల్గొనాలని



కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు కష్టాల ముత్తమ్మ, మెరుగ దుర్గారావు, కష్టాల సైదులు, రవికుమార్, పద్మ, కోటమ్మ, రామయ్య, దేవకర్ణ, వెంకన్న, తచంద్రకళ, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# పేరూరు అంగన్‌వాడీ కేంద్రంలో ఫ్రీ స్కూల్ డే



హాలియా, ప్రభాతవార్త, ఏప్రిల్ 27:

అనుముల మండలం పేరూరు గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో ప్రీ స్కూల్ డే కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు వివిధ వేషాధారణలో పలువురిని ఆకట్టుకున్నారు. వేషాదారణలో భరతమాతగా హర్షిని, నెహ్రూగా సాకేత్‌వర్మ, డాక్టర్‌గా నిహాల్ సిద్దిక్, ఎన్‌ఆర్ఐగా రుషికుమార్, సర్పంచ్‌గా నౌషిన్, అంగన్‌వాడీ టీచర్‌గా భవాని, ఆశా వర్కర్‌గా షాన్వీలు వివిధ వేషాదారణలలో తోటి వారందరిని ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ యడవల్లి సుధారాణి, అంగన్‌వాడీ టీచర్ వనజ, సోనీబేగం, అశ్విని, మంగమ్మ, జాకీర, నాగలక్ష్మి, షర్వీన్, మౌనిక, రేణుక, జ్యోతి, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలి

నేరేడుచర్లటౌన్ ఏప్రిల్ 27 ప్రభాతవార్త

నిరుపేదలకు ఇండ్ల స్థలాల పట్టాలు మంజూరు చేయాలని తెలుగుదేశం పార్టీ నల్లగొండ పార్లమెంట్ నాయకులసోమగాని నరేందర్‌గౌడ్, బిజెపి నల్లగొండ పార్లమెంట్ అధికార ప్రతినిధి ఇస్లావత్ బాలాజీనాయక్‌లు డిమాండ్ చేశారు. నేరేడుచర్లలో ఇండ్ల స్థలాల కోసం నిరుపేదలు చేస్తున్న దీక్షకు గురువారం తెలుగుదేశం, బిజెపి పార్టీ నాయకులు సంఘీభావం ప్రకటించిన సందర్భంగా మాట్లాడుతూ నేరేడుచర్ల మున్సిపాలిటీపరిధిలోని ప్రభుత్వ భూములలో నిరుపేదలందరికీ ఇండ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. గత 50రోజులుగా దీక్షలు చేస్తున్న నిరుపేదల సమస్యలు పరిష్కరించకపోవడం విచారకరమన్నారు. స్థానిక ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి స్పందించాలని కోరారు. ఈ విషయంపై టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్, బిజెపి రా ష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌ల దృష్టికి తీసుకు వెళతామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండలపార్టీ అధ్యక్షుడు



ఇంజమూరి వెంకటయ్య, టిడిపి నాయకులు ఎడవెల్లి వెంకటకృష్ణ, గజగంటి రామారావు, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు బాల వెంకటేశ్వర్లు, బిజెపి మండల అధ్యక్షుడు పార్తనబోయిన విజయ్‌కుమార్, పట్టణ అధ్యక్షుడు సంకలమద్ది సత్యనారాయణరెడ్డి, నిరుపేదల సంఘం నాయకులు వాసా కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కంటి వెలుగుకు విశేష స్పందన

హుజూర్‌నగర్‌టౌన్ ఏప్రిల్ 27 ప్రభాతవార్త



పట్టణంలోని వివిఎం హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని గురువారం డిప్యూటీ డిఎం అండ్‌హెచ్‌వో నిరంజన్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్య క్రమానికి పల్లె, పట్టణాలలో మంచి స్పందన లభిస్తుందని అన్నారు. శిబిరంనందు గుర్తించబడిన వారికి ఆర్డర్ తీసుకొని కళ్లజోళ్లను ఆశా కార్యకర్తల ద్వారా ఇంటింటికి సకాలంలో అందించాలని తెలియ జేశారు. ఈ కార్య క్రమంలో మండల ఆరోగ్యవిస్తరణ అధికారి గజగంటి ప్రభాకర్, సబ్ యూనిట్ అధికారి అంజయ్య, ఆప్తొమె ట్రిక్ శ్రీనివాస్, క్యాంప్ సూపర్‌వైజర్లు రామకృష్ణ, ఉదయగిరి, శ్రీనివాస్, లలిత, పావని, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# మేడేను విజయవంతం చేయాలి

## - సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు శేఖర్‌రావు

నేరేడుచర్లటౌన్ ఏప్రిల్ 27 ప్రభాతవార్త



మేడేను విజయవంతం చేయాలని సిపిఎంపార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పారేపల్లి శేఖర్‌రావు పిలుపునిచ్చారు. గురువారం ఆయన నేరేడుచర్లలో భవన నిర్మాణ కార్మికుల సమావేశంలో మాట్లాడుతూ సంక్షేమబోర్డులోని నిధులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులకు ఖర్చు చేయకుండా పక్కదారి మళ్లిస్తున్నారని, లేబర్‌కోడ్‌లను కేంద్ర ప్రభుత్వం సవరణలు చేస్తున్నారని, కార్మికులపై కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక తీరును ఎండగట్టాలని, కార్మికుల హక్కులను పరిరక్షింపుకునే బాధ్యత ప్రతి కార్మికుడికి ఉందన్నారు. మే 1న భారీ ప్రదర్శన నిర్వహించి కార్మిక చట్టాలను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార క్రమంలో సిఐటియు మండల కన్వీనర్ నీలా రామ్మూర్తి, సిపిఎం పట్టణ కార్యదర్శి కొదమగుండ్ల నగేష్, కుంకు తిరుపతయ్య, యారవ శ్రీనివాస్, సత్తార్, రవీందర్, భిక్షం, నాగరాజు, నాగుల్‌మీరా, శ్రీను, ఖాజావలి, బుడేసాహెబ్, సైదులు, నాగమ్మ, రామకృష్ణ, దుర్గారావు

# పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా శ్రీకాంత్

నేరేడుచర్లటౌన్ ఏప్రిల్ 27 ప్రభాతవార్త



నేరేడుచర్ల పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా ఇంజమూరి శ్రీకాంత్‌ను పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల సందీప్‌రెడ్డి నియమించారు. ఈ సందర్భంగా సందీప్‌రెడ్డి మాట్లాడుతూ యూత్ కాంగ్రెస్‌ను బలోపేతం చేస్తూ రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు తాళ్ల రామకృష్ణారెడ్డి, సహకార సంఘం డైరెక్టర్ చిన రామకృష్ణారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ జంగిలి వెంకటేశ్వర్లు, రాయినిగూడెం ఎంపిటిసి సందీప్, గరిడేపల్లి యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బచ్చలకూరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఛలో నల్లగొండ నిరుద్యోగ నిరసన ర్యాలీని విజయవంతం చేయాలి

మిర్యాలగూడ క్రైం, ఏప్రిల్ 27 ప్రభాతవార్త

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో ఈనెల 28న నిరుద్యోగ నిరసన ర్యాలీ నిర్వహిస్తున్నట్లు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ నీళ్లు, నియామకాలు నిధుల కొరకు సాధించుకున్న తెలంగాణలో ఏ ఒక్కటి నెరవేర్చపోగా ఇంటికో ఉద్యోగమని చెప్పిన కెసిఆర్ కనీసం ఊరుకోక ఉద్యోగం ఇవ్వకపోగా ప్రశ్నాపత్రాలను అమ్ముకొని నిరుద్యోగుల నుండి నోటిఫికేషన్ల పేరుతో అప్లికేషన్ రూపేనా కోట్లు దండుకొని నిరుద్యోగులను నిండాముంచిన కెసిఆర్ ప్రభుత్వాన్ని నిరుద్యోగుల పక్షాన కాంగ్రెస్ పార్టీ కొట్లాడుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నిరసన ర్యాలీలు, దీక్షలు చేస్తున్న కారణంగా నల్లగొండ జిల్లాలో కూడా భారీ ఎత్తున చేయాలన్నారు. ఈనెల 28న మహాత్మాగాంధీ యూనివర్సిటి నుండి బైక్ ర్యాలీ నల్లగొండ వైజంక్షన్ వరకు చేరుకొని అక్కడి నుండి పాదయాత్రగా బయలుదేరి క్లాక్‌టవర్ సెంటర్ దగ్గర బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, జిల్లా



ముఖ్య నేతలు పాల్గొంటారన్నారు. ఈ సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తమ్ముడబోయిన అర్జున్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు షేక్.అజారోద్దీన్, సిద్దునాయక్, మాజీ సర్పంచ్ జంగిలి లింగయ్యయాదవ్, వినయ్, గుడిపాటి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా రాతి దర్వాజ ప్రతిష్ట మహోత్సవం

మేళ్ళచెరువు ఏప్రిల్ 27 ప్రభాతవార్త



మండలకేంద్రమైన మేళ్ళచెరువులో నూతనంగా నిర్మిస్తున్న శ్రీభద్రావతి భావనారుషిసహిత భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో గురువారం రాతిదర్వాజ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఆలయ నిర్మాణ కార్య క్రమాలకు సహాయ సహకారాలు అందిస్తామని పద్మశాలీసంఘ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరావు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాలలో కొంకపాక వెంకటేశ్వరశర్మ, రాధాకృష్ణమూర్తిశర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, చీదిరాల యలమంద అంజలి, సర్పంచ్ పందిళ్లపల్లి శంకరరెడ్డి, ఉపసర్పంచ్ బుస్సా లక్ష్మీశ్రీనివాసరావుతోపాటు ఆలయ నిర్మాణ కమిటి సభ్యులు, పద్మశాలీసంఘ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# గాంధీభవన్ సత్యాగ్రహ దీక్షలో పాల్గొన్న బీర్ల ఐలయ్య

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:



ృభావి ప్రధాని రాహుల్ గాంధీని అప్రజాస్వామికంగా పార్లమెంట్ మెంబర్‌గా తొలగించినందుకు నిరసనగా రాజీవ్ గాంధీ పంచాయతీ సంఘటన్ ఆధ్వర్యంలో బుధవారం గాంధీ భవన్‌లో నిర్వహిస్తున్న సత్యాగ్రహ దీక్షలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బీర్ల ఐలయ్య పాల్గొన్నారు.

# గడ్డివాముల దగ్ధం: రూ.లక్ష అస్థినష్టం

త్రిపురారం, ఏప్రిల్ 27 ప్రభాతవార్త



మండలంలోని అంజనపల్లి గ్రామానికి చెందిన బూర చిన్న అచ్చయ్య, బూర చిన్న లింగయ్యలకు చెందిన రెండు గడ్డివాములు ప్రమాదవశాత్తు గురువారం దగ్ధం కాగా సుమారు రూ.లక్షల అస్థినష్టం జరిగినట్లు బాధితులు తెలిపారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం సుమారు 700గడ్డికట్టలను రెండు వాములుగా వేయడంతో ప్రమాదవశాత్తు మంటలు అంటుకున్న విషయాన్ని తెలుసుకున్న గ్రామస్తులు మిర్యాలగూడ అగ్నిమాపక కేంద్రానికి సమాచారం ఇవ్వడంతో ఇంచార్జి ఫైర్ ఆఫీసర్ బికు అధ్వర్యంలో హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తీసుకురావడంతో పెనుప్రమాదం తప్పిందన్నారు. సంఘటన స్థలాన్ని సర్పంచ్ అవిరెండ్ల వీరయ్య పరిశీలించి బాధిత కుటుంబాలను ఓదార్చారు.

# ఘనంగా సాయి నాథుని పల్లకీ సేవ ఉత్సవం

మేళ్ళచెరువు ఏప్రిల్ 27 ప్రభాతవార్త

స్థానిక శ్రీషిర్డీ సాయిబాబా ఆలయంలో గురువారం సందర్భంగా పల్లకీసేవ, ఉత్సవ కార్యక్రమాలు, హారతులు, అభిషేకములు, అన్నప్రసాదవితరణ, భజనలు, గుడిసేవలు, విశేష అర్చనలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కొంకపాక వెంకటేశ్వరశర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, సురేంద్రశర్మ, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# కార్మిక చట్టాలపై రద్దుపై ఉద్యమిద్దాం

త్రిపురారం, ఏప్రిల్ 27 ప్రభాతవార్త

సంఘటిత, అసంఘటిత రంగ కార్మికుల హక్కుల సాధనకై పోరాడి సాధించుకున్న 44 చట్టాలను రద్దు చేస్తూ 4 లేబర్ కోడ్స్ తీసుకొచ్చి కార్పొరేట్ విధానాలను అనుకూలంగా వ్యవహరిస్తున్న కేంద్ర ప్రభుత్వంపై పోరాటం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ లక్ష్మీనారాయణ అన్నారు. గురువారం మండలకేంద్రంలో జిల్లా గ్రామపంచాయతీ కార్మికుల సంఘం(సిఐటియు) జిల్లా అధ్యక్షులు పోలే సాంబయ్య అధ్యక్షతన జరిగిన మండల సాధారణ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలు, 8గంటల పని విధానం రద్దుపై కార్మిక వర్గం పోరాటం చేయాలన్నారు. కార్మిక దినోత్సవం మేడేను ఘనంగా నిర్వహించుకోవాలన్నారు. ఈ సమావేశంలో కెవిపిఎస్ జిల్లా సహాయకార్యదర్శి దైద శ్రీను, సిఐటియు మండల కన్వీనర్ నర్సారెడ్డి, రైతుసంఘం జిల్లా నాయకులు కొప్పు వెంకన్న, గోగుల ఇద్దయ్య, సుధాకర్, సైదులు, లక్ష్మయ్య, అంజయ్య, పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రిలో కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:



పట్టణంలో గురువారం ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ ఆడబిడ్డలకు మేనమామగా మారి కళ్యాణలక్ష్మి పథకం ద్వారా పెళ్లి అయిన అమ్మాయికి రూ.1,00,116 మంజూరైన ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీతమహేందర్‌రెడ్డి సహకారంతో యాదాద్రి మున్సిపాలిటీలో కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కులను యాదాద్రి మున్సిపల్ చైర్మన్ ఎరుకల సుధాహేమెందర్ గౌడ్, వైస్ చైర్మన్ మేడబోయిన కాటం రాజ్ యాదవ్, పట్టణ అధ్యక్షుడు పెలిమెల్లి శ్రీధర్ గౌడ్‌లు పంపిణీ చేశారు. పట్టణంలో మొత్తం 12 లబ్ధిదారులకు యాదాద్రి మున్సిపల్ చైర్మన్ ఎరుకల సుధాహేమెందర్ గౌడ్ చెక్కులను పంపిణీ చేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మిట్ట వెంకటయ్య గౌడ్, కౌన్సిలర్స్ బూడిద సురేందర్, తల్లపల్లి నాగరాజు, ఆవుల సాయి యాదవ్, సీసా కృష్ణ గౌడ్, బబ్బురి శ్రీధర్, గుండ్లపల్లి భరత్ గౌడ్, బిట్టు హరీష్, కళ్లెం స్వాతి, గడ్డం చంద్రం గౌడ్, గుండ్లపల్లి లింగం గౌడ్, బండ రామస్వామి, గడ్డమీద రాజాలు, బుడిగే సత్తాయ్య, అలేటి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ నిరసన ర్యాలీని విజయవంతం చేయాలి

తిరుమలగిరి 27 ప్రభాతవార్త

నేడు నల్గొండ జిల్లా కేంద్రంలో మహాత్మ గాంధీ యూనివర్సిటీ పరిధిలో జరిగే నిరుద్యోగ నిరసన ర్యాలీని విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వై.నరేష్ కోరారు. ప్రతి గ్రామశాఖ అధ్యక్షులు గ్రామాల నుండి కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# ఆర్థికసాయంగా బియ్యం అందజేత


నూతనకల్ 27 ప్రభాతవార్త



మండల పరిధిలోని యడవెల్లి గ్రామానికి చెందిన భయ్య(గొల్ల) బుచ్చయ్య ఇటీవల మృతి చెందారు. తుంగతుర్తి శాసన సభ్యులు గాదరి కిషోర్‌కుమార్ ఆదేశానుసారం మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గాజుల తిరుమలరావు ఆధ్వర్యంలో గురువారం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేసి ఒక క్వింటా బియ్యాన్ని ఆర్థికసాయంగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొప్పుల బాబు, రైతు బంధు కో ఆర్డినేటర్ తూముల వెంకటేశ్వరరావు, గ్రామశాఖ అధ్యక్షులు బొడ్డు వెంకన్న, వార్డు సభ్యులు భయ్య లింగయ్య, గాజుల ఉపేందర్, పిఏసిఎస్ డైరెక్టర్ దాసరి బాబురావు, చైర్మెన్ తలారి భద్రయ్య, ప్రధాన కార్యదర్శి నంద జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ నిరసన ర్యాలీని విజయవంతం చేయాలి

త్రిపురారం, ఏప్రిల్ 27 ప్రభాతవార్త



టిపిసిసి అధ్వర్యంలో ఈనెల 28న నల్లగొండలో జరిగే నిరుద్యోగ నిరసన ర్యాలీని విజయవంతం చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముడిమాళ్ల బుచ్చిరెడ్డి అన్నారు. గురువారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ విలేకర్లతో మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని మహాత్మాగాంధీ యూనివర్సిటీ అవరణలో శుక్రవారం మధ్యాహ్నం నిర్వహించనున్న నిరుద్యోగ నిరసన ర్యాలీ కార్యక్రమానికి పిసిసి అధ్యక్షులు రేవంతరెడ్డి, ఎంపిలు నల్లమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, సిఎల్పీ మాజీ నేత కుందూరు జానారెడ్డి తదితర అతి పెద్ద మహారధులు హాజరువుతున్న ఈ కార్యక్రమానికి మండల పరిధిలోని పార్టీ ప్రజాప్రతినిధులు, పార్టీ మండల గ్రామశాఖ అధ్యక్ష, కార్యదర్శులతో పాటు అనుబంధ సంఘాల బాధ్యులు, నిరుద్యోగులు భారీగా మండలకేంద్రానికి తరలివచ్చి బైక్ ర్యాలీ నిర్వహించిన అనంతరం నల్లగొండకు బయలుదేరనున్నట్లు తెలిపారు. ఆయన వెంట నాయకులు అనుముల శ్రీనివాస్‌రెడ్డి, వెంకట్‌రెడ్డిలున్నారు.

## మత్యగిరిగుట్ట చైర్మన్‌గా స్థానిక యాదవులను కేటాయించాలి

వలిగొండ ప్రభాతవార్త:



మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మత్యగిరిగుట్ట దేవస్థాన చైర్మన్‌గా స్థానిక యాదవ కులస్తులను కేటాయించాలని బీజేపీ సీనియర్ నాయకులు గూడూరు నారాయణరెడ్డి అన్నారు. గురువారం ఆయన దేవస్థాన పరిధిలోని వెంకటాపురం గ్రామాన్ని సందర్శించి ప్రజల సమస్యలను తెలుసుకొని మాట్లాడుతూ.. దేవస్థానం వెంకటాపురం గ్రామ పరిధిలో ఉండి దేవాలయానికి వందల ఎకరాల భూమిని ఇచ్చి ఎన్నో సేవలు చేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వకుండా ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి నిర్లక్ష్యం చేసి వేరే గ్రామాల వారికి చైర్మన్ ఇవ్వడం సమాజసం కాదని అన్నారు. స్థానిక గ్రామ ప్రజలకు ప్రాధాన్యత ఇచ్చి చైర్మన్ పదవి యాదవ కులస్తులకు కేటాయించాలని, లేనియెడల బీజేపీ డిమాండ్ చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో శక్తి కేంద్ర ఇంచార్జి నర్సి రెడ్డి, బూత్ అధ్యక్షులు శ్రీకాంత్, మహేష్, గ్రామశాఖ అధ్యక్షులు నవీన్, మచ్చేందర్, మల్లేశం, రమేష్, జక్కుల మచ్చగిరి, కొత్త రామచంద్రం, నవీన్, సుభద్ర, యాదమ్మ, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా పుత్ర కామేష్టి యాగం

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలో శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో గురువారం పుత్ర కామేష్టి యాగాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని శ్రీ పాండురంగ ఆశ్రమం అప్పల సత్యనారాయణ శర్మ ఆధ్వర్యంలో వైదిక నిర్వాహణ వంశీకృష్ణ, 11 మంది వేద పండితులతో పుత్ర కామేష్టి యాగాన్ని నిర్వహించారు. ఉదయం గణపతి పూజ, పుణ్యావచనం, గోపాల కృష్ణుని చోడోపచార పూజ, గర్భస్థ కృష్ణ కవచ పారాయణం, సంబంధిత హోమంలో పూర్ణాహుతి, మహా ఆశీర్వచనము నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అప్పల సత్యనారాయణ శర్మ మాట్లాడుతూ.. త్రేతా యుగంలో దశరథ మహారాజు లాంటి ఎందరో రాజులు ఈ పుత్రకామిష్టి యాగాన్ని జరిపి సంతానం పొందిరని, అదే క్రమంలో ఐదు సంవత్సరాల నుండి వాసాలమర్రి గ్రామంలోని రామాలయంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పి.మధుసూదన్‌శర్మ, మధుకుచ్చి నరసింహ శర్మ, అవస్థల గోపాల శర్మ, రాధాపతి శర్మ, సత్యం పంతులు, జైన్ కుమారస్వామి, ప్రభాకర్ గుప్తా, శేఖర్ గుప్తా, తడక కృష్ణమూర్తి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## త్వరలోనే సమస్యలు పరిష్కరిస్తాం

నల్లగొండ టౌన్, ఏప్రిల్ 27 ప్రభాతవార్త

మున్సిపల్ పరిధిలోని 14వ వార్డు చర్లపల్లిలో నెలకొన్న సమస్య త్వరలోనే పరిష్కరిస్తామని మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కెవి రమణాచారి తెలిపారు. వార్డు వాచ్ కార్యక్రమంలో భాగంగా గురువారం మున్సిపల్ కమిషనర్ సిబ్బందితో కలిసి వార్డులో పర్యటించారు. ఈ సందర్భంగా ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను త్వరలోనే పరిష్కారం చేస్తామని తెలిపారు. చర్లపల్లిలో రెండు రోడ్ల నిర్మాణానికి సంబంధించి గత రెండు సంవత్సరాల క్రితం అప్రూవల్ వచ్చినా టెండర్లు వేయడానికి ఎవరూ రావడం లేదని కమిషనర్ దృష్టికి తీసుకురాగా త్వరలోనే టెండర్లను వేసి రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేస్తామని పేర్కొన్నారు. లోతట్టు ప్రాంతంలో నెలకొని ఉన్న సమస్యలను వర్షాకాలానికి ముందే పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం 35వ వార్డు రాఘవేంద్ర కాలనీలో పర్యటించారు. కాలనీలో రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులను పూర్తి చేయిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో వార్డు కౌన్సిలర్లు బొజ్జ శంకరయ్య, గుర్రం ధనలక్ష్మి, డీఈ అశోక్, ఏఈ దిలీప్, ఎస్ఐ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేత

వలిగొండ ప్రభాతవార్త:



పట్టణంలోని మల్లెపల్లికి చెందిన దోడ్డి స్వామి ఇటీవల అనారోగ్యానికి గురై ఆసుపత్రి పాలుకాగా ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరి అయిన రూ.28వేల చెక్‌ను బీఆర్ఎస్ పట్టణ పార్టీ అధ్యక్షులు ఎమ్మె లింగస్వామి లబ్ధిదారునికి గురువారం అందించారు. ఈ కార్యక్రమంలో దొంతరబోయిన నరేష్, ఈతాప నర్సింహ, యార శ్రీశైలం, బుంగమట్ల సుధాకర్, పల్లెర్ల రామచంద్రం, గొళ్ల గణేష్, మల్ల కృష్ణ, కొక్కల సత్తయ్య, పల్లెర్ల రణదేవ్, ప్రశాంత్, రమేష్, గొళ్ల నర్సింహ తదితరులు ఉపాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధికి విరాళం

వలిగొండ ప్రభాతవార్త:



మండలంలోని పులిగిల్ల గ్రామంలోని కనకదుర్గ దేవాలయ అభివృద్ధికి అదే గ్రామానికి చెందిన పారిశ్రామిక వేత్త నక్కల మాధవరెడ్డి రూ.50వేలు విరాళాన్ని గురువారం సర్పంచ్ జక్క వెంకట్‌రెడ్డికి అందించారు. ఈ కార్యక్రమంలో బుగ్గ వెంకటేశం, జక్కిడి చంద్రారెడ్డి, పాశం స్వామి, బుగ్గ మల్లయ్య, బోగ రమేష్, బుగ్గ మనోజ్, ధయ్యల శ్రీశైలం, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉదారత చాటుకున్న కాంగ్రెస్ డాక్టర్ వడ్డేపల్లి రవి

అడ్డగూడూరు ప్రభాతవార్త:

చౌళ్ల రామారం గ్రామానికి చెందిన తోట నరసయ్య ఇటీవల



గుండెపోటుతో మరణించారు. ఈ విషయం తెలుసుకున్న తుంగతుర్తి కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ వడ్డేపల్లి రవి మృతుడు నరసయ్య కుటుంబానికి ఆర్థిక సాయం సర్పంచ్ నిమ్మనగోటి జోజికి పంపించి ఉదారత చాటుకున్నారు. గురువారం సర్పంచ్ చేతుల మీదుగా కుటుంబ సభ్యులకు అందజేశారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు లింగాల మధుసూదన్‌రెడ్డి, తోట మదన్మోహన్, అల్లం వెంకన్న, యువ నాయకులు, మందుల సొమ్మల్లు, చింతల శ్రీనివాస్, ఖమ్మంపాటి ఉదేశ్; మందుల సోమన్న తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి పథకం పేదలకు వరం

తుర్కపల్లి ప్రభాతవార్త:



మండలంలోని ముల్కలపల్లి, జెతిరామ్ తండా, చౌక్ల తండా, పెద్ద తండా, రుస్తాపూర్, మోతిరామ్ తండా, రామోజీ నాయక్ తండా వివిధ గ్రామాల్లో మొత్తం 30 కళ్యాణ లక్ష్మి పథకం కింద మంజూరైన చెక్కులను ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ఆదేశాల మేరకు తుర్కపల్లి ఎంపీపీ భూక్యా సుశీల రవీందర్ నాయక్, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ భీకు నాయక్ స్వయంగా గ్రామాల్లో లబ్ధిదారుల ఇంటికి వెళ్లి కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కోమిరిశెట్టి నర్సింహులు, వంకరి ప్రసాద్, బానోత్ భాస్కర్ నాయక్, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ జహింగీర్, నాయకులు, గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం

ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:



కూరెళ్ళ గ్రామంలో గురువారం నిరుపేద కుటుంబానికి చెందిన నార్కట్‌పల్లి పెంటమ్మ అనారోగ్య కారణంగా చనిపోయింది. వారి కుటుంబానికి గ్రామ సర్పంచ్ భాషబోయిన ఉప్పలయ్య యాదవ్ చేతుల మీదుగా రూ.10వేలు ఆర్థిక సాయం అందజేసి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు ఎరుకల స్వామి గౌడ్, జనరల్ సెక్రటరీ గడ్డం అశోక్, ఉపసర్పంచ్ కొమ్ము నరేష్, గ్రామ రైతు కో ఆర్డినేటర్ కొత్తోజు యశ్వంత్‌కుమార్, టి.ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కూరెళ్ళ రమేష్, ప్రధాన కార్యదర్శి గడ్డం సురేష్; మండల యూత్ ప్రధాన కార్యదర్శి నిమ్మనగోటి గణేష్, బీసీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి భాషబోయిన లింగం, ఎస్సీ సెల్ మండల సెక్రటరీ జనరల్ ఉప్పల నరసింహ, బిఆర్ఎస్‌వి మండల కార్యదర్శి కూరెళ్ళ మణికుమార్, ఎస్సీ సెల్ గ్రామ శాఖ అధ్యక్షుడు కొమ్ము సురేష్, బిఆర్ఎస్‌వి గ్రామ శాఖ అధ్యక్షుడు తుమ్మలగూడెం సాయికిరణ్; నాయకులు భాషబోయిన యాదవ ఎల్లయ్య, సుదగాని మల్లేశం, బూరుగు భాషయ్య, భాషబోయిన పాండు, భాషబోయిన నరేష్, నార్కట్పల్లి ఐలయ్య, కంబాలపల్లి రాములు తదితరులు పాల్గొన్నారు.

## పేదల శ్రేయస్సు కోసమే సంక్షేమ పథకాలు

మోటకొండూరు ప్రభాతవార్త:



సీఎం కేసీఆర్ నాయకత్వంలో సంక్షేమ పథకాలు అందని గడపలేదని పేదల శ్రేయస్సు కోసమే సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని జడ్పిటిసి పల్లా వెంకటరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని సబ్ రిజిస్టర్ తహసిల్దార్ కార్యాలయంలో, మండలంలోని కాటపల్లి, ముత్తిరెడ్డిగూడెం, కొండాపూరం, చందపల్లి, వర్తూరు, మాటూరు, ఇక్కుర్తి, మేడికొండపల్లి గ్రామాలలోని 24 మంది లబ్ధిదారులకు మంజూరైన కళ్యాణ లక్ష్మి చెక్కులను ఇంటింటికి వెళ్లి గురువారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పైళ్ల ఇందిరా, సబ్ రిజిస్టర్ తహసిల్దార్ జ్యోతి, సర్పంచల ఫోరం మండల అధ్యక్షులు మంత్రి రాజు, ఆర్ఐ సునీల్, కో ఆప్షన్ సభ్యులు బురాన్, ఎంపీటీసీ అంజిరెడ్డి, మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## అఖిలపక్షం ఆధ్వర్యంలో తహసిల్దార్ జ్యోతికి వినతిపత్రం అందజేత

మోటకొండూరు ప్రభాతవార్త:



మోటకొండూరు తహసిల్దార్ కార్యాలయంలో 10.3.2023 రోజు అక్రమంగా చొరబడి రికార్డులను చింపి ధ్వంసం చేయడం పట్ల వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఈ విషయాలపైన తుది విచారణ జరిపి వరిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సబ్ రిజిస్టర్ తహసిల్దార్ జ్యోతికి అఖిలపక్ష ఆధ్వర్యంలో గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ విషయం జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకుపోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ ఫ్లోర్ లీడర్ కొంతం మోహన్‌రెడ్డి, డిసిసి జనరల్ సెక్రటరీ మల్లేష్ యాదవ్, అనంతల ఎల్లారెడ్డి, మాజీ సర్పంచ్ బుగ్గ శ్రీశైలం, మాజీ ఉపసర్పంచ్ రేగు శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ బుగ్గ పర్వతాలు, కొల్లూరి స్వామి, భూమండల శ్రీశైలం, బాల్ద ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉస్మానియా విశ్వవిద్యాలయంలో గిరీశంకు డాక్టరేట్ ప్రధానం

తుర్కపల్లి ప్రభాతవార్త:

తుర్కపల్లి మండలం తిరుమలాపురం గ్రామానికి చెందిన తెల్జరి గిరీశం(సతీష్ యాదవ్)కు ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగులో డాక్టరేట్ ప్రకటించింది. విశ్రాంతి ఆచార్యులు డాక్టర్ ఎన్ఆర్ వెంకటేశం పర్యవేక్షణలో తప్పట గుళ్ళు యాదవ సాహిత్యం, సమగ్ర పరిశీలన అనే అంశంపై పరిశోధన చేసినందున డాక్టరేట్‌ను అందుకున్నారు. 2009లో ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఆర్ట్స్ కళాశాల నుండి ఎంఏ తెలుగు పూర్తి చేసి గిరీశం అదే విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ పొందారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖ అధ్యక్షులు ప్రొఫెసర్ కాసిం, పూర్వ అధ్యక్షులు ప్రొఫెసర్ సూర్య ధనంజయ, పాఠ్య ప్రణాళిక సంఘం అధ్యక్షులు డాక్టర్ సాగి కమలాకర్ శర్మ, ఆచార్య వారిజారాణిలకు కృతజ్ఞతలు తెలిపారు. డాక్టరేట్ అందుకున్న గిరీశంలో మాతృమూర్తి అన్నమ్మ, అమ్ము సుశీల, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, ఉపాధ్యాయులు, సర్పంచ్ నామసాని సత్యనారాయణ అభినందించారు. తిరుమలాపురం గ్రామానికి గర్వ కారణమని ప్రశంసించారు.



# అకాల వర్షాలతో నష్టపోకుండా రైతుల ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చెయ్యాలి

భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:

మండలంలోని ఆలీనగర్ గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బీజేపీ రాష్ట్ర సీనియర్ నాయకుడు గూడూరు నారాయణరెడ్డి గురువారం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రంలో ధాన్యం తడవకుండా టార్పలిన్ కవర్లు ఏర్పాటు చేయానలి, గన్ని బ్యాగుల కొరత లేకుండా చూసుకోవాలని, ఎక్కువ కాంటలను ఏర్పాటు చేసి రైతులకు సహకరించాలని, అకాల వర్షాలతో తడిసిన ధాన్యాన్ని కూడా మద్దతు ధరకే కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం వ్యవసాయ శాఖ అధికారులతో చరవానిలో మాట్లాడి ధాన్యాన్ని త్వరగా కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ భువనగిరి అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ, మండల అధ్యక్షుడు చొక్కా రెడ్డి, కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్ మోహన్‌రెడ్డి, బిజెపి నాయకులు సురకంటి రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# రేణికుంటలో కంటి వెలుగు శిబిరం ప్రారంభం

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండలం రేణికుంట గ్రామంలో గురువారం కంటి వెలుగు శిబిరాన్ని ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరి గౌడ్ ప్రారంభించారు. అనంతరం ఎంపీపీ బాలమణి, రేణికుంట గ్రామసర్పంచ్ బూరుగు భాగ్యమ్మ నర్సి రెడ్డిలు మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రవేశ పెట్టిన కంటి వెలుగు పథకం దేశానికే ఆదర్శమని, ఆ ఘనత కేసీఆర్‌కు మాత్రమే దక్కుతుందని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం పేదల కోసం ఏర్పాటు చేసిన ప్రతిష్టాత్మకమైన కంటి వెలుగు పథకాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బూరుగు శేఖర్‌రెడ్డి, ఎంపీటీసీ బొద్దుల మౌనిక నగేష్, వార్డు సభ్యులు కొన్యాల వెంకటరెడ్డి, గొర్రె ఆంజనేయులు, కడవెరుగు లలిత, ఐరేని కనకమ్మ, కర్రె శ్రీలత, బూర్గు రాణి, ఆడెపు వెంకటేష్, కోరే కృష్ణ, మద్రుగళ్ల లక్ష్మి, పీఏసీఎస్ చైర్మన్ చింతలపూరి భాస్కర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి బీరు పవన్‌కుమార్, డాక్టర్ భరత్‌కుమార్, వైద్య సిబ్బంది, గ్రామపెద్దలు బోళ్ల పాపిరెడ్డి, కోరే వీరయ్య, బూరుగు చంద్రారెడ్డి, నక్క మల్లయ్య, బూరుగు బుచ్చిరెడ్డి, కేవీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ యామిని, ఒప్తోమెట్రిస్ట్ ప్రతిభ రాణి, డీఈఓ అనూష, ఎఎన్ఎం ఉర్మిల, అనిత, ఏఎస్‌హెచ్ఏఎస్ కరుణ, రేణుక, విజయ, జయ, కృష్ణలీల తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పొట్టిమర్రి కాలనీలో గడప గడపకి వాటర్ క్యాన్ల పంపిణీ

రాజాపేట ప్రభాతవార్త:



యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండలం రఘునాథపురం గ్రామంలోని పొట్టిమర్రి కాలనీలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల ఐలయ్య సహకారంతో గురువారం గ్రామంలో ప్రతి వాడలో గడప గడపకి తిరిగి రఘునాథపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పొట్టిమర్రి కాలనిలో ప్రతి ఇంటి ఇంటికి తిరిగి వాటర్ క్యాన్ల పంపిణీ చేసి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బింగి రమేష్, నేత ఎంపీటీసీ బుడిగే రేణుక పెంటయ్య గౌడ్, కటకం గణేష్, నేత బల్ల యదేష్, నేత గోలి కిరణ్, నేత చల్లురు చిన్న పోచయ్య, కటకం శివ, నేత బల్ల మహేష్, నేత చల్లురు భాను, చల్లురు బన్నీ, గంగ శివలు వాడ వడాలా ఇంటి ఇంటికి వాటర్ క్యాన్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు బీర్ల ఐలయ్యకు కృతజ్ఞతలు తెలిపారు

# మర్రూర్ గ్రామంలో పర్యటించిన నకిరేకల్ ఎంపిపి బచ్చుపల్లి శ్రీదేవిగంగాధర్‌రావు

నకిరేకల్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:



ఉపాధి హామీ పని జరుగు ప్రదేశానికి వెళ్ళి కూలీలతో ముఖాముఖి నిర్వహించి వారి సమస్యలు తెలుసుకొని గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాలు, గ్రామ నర్సరీని ఎంపిపి బచ్చుపల్లి శ్రీదేవిగంగాధర్‌రావు పరిశీలించారు. అనంతరం గ్రామంలోని ఇటీవల తన నిధుల నుండి మంజూరు చేసిన సిసి రోడ్లు, డ్రైనేజీలను పరిశీలించి ఇటీవల గుండెపోటుతో మరణించిన నడ్డి దుర్గమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ నాగలక్ష్మి, గ్రామ సర్పంచ్ వలిశెట్టి స్వప్న శ్యాంసుందర్, కార్యదర్శి జగన్, ఫీల్డ్ అసిస్టెంట్ వెంకన్న, భీమనపల్లి సతీష్, డిజెరాజు, పుట్ట భాస్కర్, జానకీ రాములు, నక్కల గణేష్, కుమ్మనబోయిన గణేష్, పబ్బతి మహేష్, నక్కల కార్తీక్ మచ్చ గిరి, నర్సింగ్ గోపి, మహేష్,సంగం చింటూ పవన్, బిజిఆర్ సైన్యం పాల్గొన్నారు.

# బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో బియ్యం పంపిణీ

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండలం సోమవారం గ్రామానికి చెందిన మాటూరి శివ రాజా మృతి చెందగా ఆ కుటుంబానికి గురువారం బీర్ల ఐలయ్య సహాయంతో వారికి 50 కిలోల సన్న బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీలం జగన్మోహన్‌రెడ్డి, అధ్యక్షుడు నారెడ్డి కమలాకర్‌రెడ్డి, శీలం శ్రీనివాస్‌రెడ్డి, జంగ యాదగిరి, జంగ యాదగిరి, శీలం రామ్‌రెడ్డి, రాజమల్లయ్య, రాజు, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# మల్లయ్య కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన బీజేపీ నాయకులు రాజశేఖర్‌రెడ్డి

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండలం రేణిగుంట గ్రామంలో మరణించిన సంగీ మల్లయ్యకి నివాళులు అర్పించి, వారి కుటుంబానికి బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో ఎల్బీనగర్ అసెంబ్లీ ప్రబారి ఏసిరెడ్డి రాజేశేఖర్ రెడ్డి రూ.5వేలు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ బూరుగు శేఖర్‌రెడ్డి, బూత్ అధ్యక్షులు రేగొండ మాధవులు, కర్రి శ్రీశైలం, పబ్బోజు శ్రీధర్, బూరుగు దయాకర్‌రెడ్డి, ఆడపు బాలకృష్ణ, భోగ కృష్ణ, ఐరన్ సంతోష్, సంఘీ యాదగిరి, బాల్ నర్స్ తదితరులు పాల్గొన్నారు.రాములు, నక్కల గణేష్, కుమ్మనబోయిన గణేష్, పబ్బతి మహేష్, నక్కల కార్తీక్ మచ్చ గిరి, నర్సింగ్ గోపి, మహేష్,సంగం చింటూ పవన్, బిజిఆర్ సైన్యం పాల్గొన్నారు.

# ప్రశాంతంగా కొనసాగుతున్న ఓపెన్ టెన్త్, ఇంటర్ పరీక్షలు

నల్లగొండ టౌన్, ఏప్రిల్ 27 ప్రభాతవార్త

జిల్లాలో ఓపెన్ టెన్త్, ఇంటర్ పరీక్షలు రెండవ రోజు గురువారం ప్రశాంతంగా జరిగాయి. ఇంటర్మీడియెట్ పొలిటికల్ సైన్స్ పరీక్షకు 9 పరీక్షా కేంద్రాల్లో 1768 మందికి గాను 1503 మంది హాజరు కాగా 265 మంది గైర్హాజరైనట్లు జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం భిక్షపతి తెలిపారు. అదే విధంగా పదవ తరగతి ఉర్దూ పరీక్షకు ఆరు సెంటర్లలో 95 మందికి గాను 71 మంది హాజరు కాగా 24 మంది గైర్హాజరైనట్లు తెలిపారు. మిర్యాలగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రాన్ని అదనపు కలెక్టర్ కుష్బూగుప్తా, బకల్వాడ పాఠశాల పరీక్షా కేంద్రం, ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రాలను డీఈవో భిక్షపతి, తొమ్మిది పరీక్షా కేంద్రాలను ఫ్లయింగ్ సా ్క్వడ్ బృందాలు పరిశీలించాయి.

# పొట్టిమర్రి వద్ద కొనసాగుతున్న రిలే దీక్షలు

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండలంలోని రఘునాథపురం గ్రామాన్ని మండలం ఏర్పాటుగా ప్రభుత్వం పరిపాలన దిశగా పరిసర ప్రాంత గ్రామల ప్రజల పరిపాలన సౌలభ్యం మేరకు గెజిట్‌ను విడుదల చేయానలి కోరుతూ గురువారం 261వ రోజు చుట్టు ఉన్న గ్రామప్రజాల సమక్షంలో మహిళలు, యువకులు, పెద్దలు పాల్గొన్నారు. చల్లురి చిన్న పోచయ్య, సిస శ్రీపతి, బల్ల మహేష్, బల్ల నరహరి, గంగ శివ, కటకం ప్రశాంత్, బల్ల మహేష్, బండరీ రాజు, శ్యామల భాస్కర్, కలకుంట్ల కొమురయ్య, రసమల్ల శ్రీశైలం, గట్టు సుదర్శన్, గోళి కిరణ్, కటకం నగేష్, కటకం గణేష్, తుంగ బలరాజు, కటకం శివ, గణపురం నర్సింహులు, బీరు వెంకటేశం, కొమ్ముశెట్టి సురేష్, లెల్లెపటి పాపిరెడ్డి, సాధు కిరణ్, ఎండి.హుసేన్, లెల్లపాటి నర్సిరెడ్డి, తాటి ప్రభాకర్, పాముసత్తయ్య, ఆడెపు శ్రీశైలం కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు మండల ఏర్పాటే లక్ష్యంగా దీక్షలలో అన్ని గ్రామాల(జేఏసీ) అఖిల పక్ష నాయకులు పాల్గొన్నారు.

# 29న జరిగే మహనీయుల జయంతి ముగింపు ఉత్సవాలను జయప్రదం చేయండి

రాజాపేట ప్రభాతవార్త:



ఈనెల 29న శనివారం రోజు సాయంత్రం 5 గంటలకు రాజాపేట అంగడి బజార్‌లో జరిగే మహనీయుల ఉత్సవాల ముగింపు సభను విజయవంతం చేయాలని మహనీయుల ఉత్సవ కమిటీ సెక్రటరీ జనరల్ ఇంజ మహేష్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీలకతీతంగా అన్ని కుల సంఘాలు, విద్యార్థి సంఘాలు, అందరూ హాజరై ఈ సభను విజయవంతం చేయవలసిందింగా కోరారు. ఈ కార్యక్రమంలో మహనీయుల ఉత్సవ కమిటీ సభ్యులు జూకంటి ప్రవీణ్ కుమార్, రామ్ గొల్ల శ్రీనివాస్, ఎర్రగోకుల నాగార్జున, మోత్కుపల్లి నవీన్‌కుమార్, పెద్దోళ్ళ సమ్మయ్య, వెంకటాపురం అశోక్, కొలిపాక యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణకు కేంద్రమే అడ్డు

పెద్దవూర, ఏప్రిల్ 27 ప్రభాతవార్త:

కేంద్రంలో అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ఎస్సీ వర్గీకరణకు చట్టబద్దత కల్పిస్తామని చెప్పిన బిజెపి ఎమిదేండ్లయినా ఎన్నికల హామీని అమలు చేయకుండా అడ్డుకుంటుందని నాగార్జునసాగర్ నియోజకవర్గ మాదిగ జేఏసీ యూత్ అధ్యక్షులు కలకొండ పరమేష అన్నారు. గురువారం మండల కేంద్రంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. దళిత వ్యతిరేక పార్టీగా పేరుగాంచిన బిజెపి తన వైఖరికి కొనసాగింపుగా ఎస్సీ వర్గీకరణకు చట్టబద్దత అంశాన్ని విస్మరించిందని విమర్శించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మాదిగల పట్ల తన వైఖరిని మార్చుకుని ఎస్సీ వర్గీకరణకు చట్టబద్దత కల్పించకపోతే మాదిగల ముందు దోషిగా నిలబడక తప్పదని తెలిపారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ఎస్సీ వర్గీకరణ చేయాలని అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేసి కేంద్రానికి పంపించి ఎనిమిదేండ్లయినా కేంద్ర వర్గీకరణ అంశాన్ని పరిశీలించకపోవడం శోచనీయమని అన్నారు. ఎన్నికల సమయంలో మాదిగల ఓట్ల కోసం బిజెపి, కాంగ్రెస్ పార్టీలు వర్గీకరణ అంశాన్ని తాత్కాలికంగా తెరమీదకు తెచ్చి అమలులో మాత్రం శ్రద్ధ చూపడం లేదు. పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్దత కల్పించకుండా బిజెపిలు మాదిగలను మోసం చేస్తూ ఎస్సీ కులాల మధ్య మరింత దూరం పెరగడానికి ఆజ్యం పోస్తూనే ఉన్నదని విమర్శించారు. దీనివల్ల ఎస్సీలలో విద్య, ఉద్యోగాలు, రాజకీయ, ఆర్థికరంగాల్లో వెనుకబడి ఉన్న మాదిగ కులం సమాన అవకాశాలు పొందలేకపోతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో ఏండ్లుగా నలిగిపోతున్న ఈ అంశం తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తరువాత మళ్లీ తెరపైకి వచ్చిందని తెలిపారు. తెలంగాణలో మాదిగల న్యాయమైన డిమాండ్‌ను గుర్తించిన తెలంగాణ ప్రభుత్వం 2014 నవంబర్ 29న ఎస్సీ వర్గీకరణను సమర్థిస్తూ పార్లమెంట్‌లో చట్ట సవరణ చేయాలని శాసనసభలో ఏకగ్రీవ తీర్మానం చేసి కేంద్రానికి పంపినా ఇంతవరకు ఏమి లేదని అన్నారు. కేంద్రం ఎస్సి వర్గీకరణపై పార్లమెంట్‌లో బిల్లుపెట్టి చట్టబద్ధత కల్పించాలని లేని పక్షంలో మాదిగ జెఎసి వ్యవస్థాపక అధ్యక్షులు పిడమర్తి రవి ఆధ్వర్యంలో 100డప్పులు, 1000చెప్పులతో శవయాత్ర నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్, సైదులు, యాదయ్య పాల్గొన్నారు.



# నిరుద్యోగ నిరసన ర్యాలీని జయప్రదం చేయాలి

నార్కట్‌పల్లి, ఎప్రిల్ 27 ప్రభాతవార్త

విద్యా ఉద్యోగ పరంగా ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా నిరుద్యోగులను మోసం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వ తీరును ఎండగడుతూ టిపిసిసి రాష్ట్ర చీఫ రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టన్ను నిరుద్యోగ నిరసన ర్యాలీలో విద్యార్థులు నిరుద్యోగులు పెద్ద ఎత్తున స్వచ్ఛందంగా పాల్గొని జయప్రదం చేయాలని అక్కెనపల్లి ఎఫ్‌సిఎస్ డైరెక్టర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ పాయకులు కొమ్ము యాదయ్య కోరారు.నల్లగొండ జిల్లా కేంద్రంలో శుక్రవారం జరుగన్ను నిరసన ర్యాలీని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# వృద్ధురాలికి నీడను కల్పించినదాతృత్వం.

నార్కట్‌పల్లి, ఎప్రిల్ 27 ప్రభాతవార్త



మృతి చెందిన కుటుంబ సభ్యుల జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం నిరుపేదలకు ఎదో విధంగా సహాయపడే నార్కట్‌పల్లి పట్టణానికి చెందిన ప్రజ్ఞాపురం కోటయ్య మండలంలోని గోపలాయిపల్లికి చెందిన కళ్ళపల్లి లక్ష్మమ్మకు నీడను ఏర్పాటు చేసి తన ఉదార గుణాన్ని చాటుకున్నారు.వివరాలలోకి వెళ్ళగా లక్ష్మమ్మ భర్త గత 15 సంవత్సరాల క్రితం మృతి చెందగా కొద్ది రోజుల క్రితం అమె నివసిస్తున్న గుడిసె కూడా కూలిపోయి తెలిసిన వారి ఇంట్లో ఉంటుంది.కాగా తన కుమారుని జ్ఞాపకార్థం పేదవారికి దుస్తులు పంపిణీ చేస్తుండగా తనకు సహాయం చేయమని లక్ష్మమ్మ కోటయ్యను సంప్రదించగా ఆయన తన భార్య భారతమ్మ జ్ఞాపకార్థంగా ఆమెకు రూ.1.50లక్షలతో సొంత ఇంటిని నిర్మించి అండగా నిలిచారు.దీంతో కోటయ్యన్న గ్రామ సర్పంచ్ భద్రాచలం , ఎంపిటిసిల ఫోరం జిల్లా అధ్యక్షుడు పాశం శ్రీనివాస్ రెడ్డి, ఉపసర్పంచ్ సైదులు, వార్డు సభ్యులు తదితరులు ఘనంగా సన్మానించి అభినందించారు.

# రైతులకు సరైన వసతులు కల్పించాలి

నార్కట్‌పల్లి, ఎప్రిల్ 27 ప్రభాతవార్త



ధాన్యం కొనుగోలు కేంద్రానికి వచ్చే రైతులకు సరైన వసతులు కల్పించాలని సివిల్ సప్లైస్ కమిషనర్ అనిల్ కుమార్ సిబ్బందికి సూచించారు.గురువారం నార్కట్‌పల్లి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన అడిషనల్ కలెక్టర్ భాస్కర్‌రావు, డిఎస్ఓ వెంకటేశ్వర్లులతో కలిసి సందర్శించారు.పిఎసి సిబ్బందితో మాట్లాడుతూ రైతులకు కనీస సదుపాయాలైనటువంటి నీడ , మంచి నీటి సదుపాయాలను తప్పక కల్పించాలని, వెంటనే టెంట్లు ఏర్పాటు చేయాలని ఆయన ఆదేశించారు.రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ధాన్యంలో తాలు లేకుండా ఉండాలని రైతులకు సూచించారు.ఆయన వెంట డిఎం నాగేశ్వర్ రావు, జిల్లా సహకార అధికారి శ్రీనివాస్,మండల తహశిల్దార్,రెవెన్యూ సిబ్బంది, ఐకెపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పిడిఎస్ బియ్యం పట్టివేత

చండూరు, 27ఎప్రిల్,ప్రభాతవార్త:

చండూరు మండల పరిధిలోని గుండ్లపల్లి గ్రామంలో పిడిఎస్ బియ్యాన్ని పట్టుకున్నట్లు తహసీల్దార్ విజయ తెలిపారు. మహేశ్వరం వెంకన్న రేషన్ కార్డుదారుల నుండి బియ్యాన్ని కొనుగోలు చేసి కోళ్లఫారంకు అమ్ముతున్నారని , ఫిర్యాదు నిమిత్తం కేసు నమోదు చేసి పోలీసులకు అప్పగించినట్లు ఆమె తెలిపారు.ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు చండూరు ఎస్ఐ నవీన్ కుమార్ తెలిపారు.

# రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

చింతపల్లి,27ఎప్రిల్,ప్రభాతవార్త:



రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని పిఏసిఎస్ తీదేడు సొసైటీ తిరుమని పాపయ్య అన్నారు. తీదేడు గ్రామ పరిధిలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతులకు ఇబ్బందులు కలుగకుండా ధాన్యం కొనుగోలు చేస్తామని ,రైతులు నాణ్యమైన ధాన్యాన్ని తాలు,తేమ లేకుండా తీసుకుని వచ్చి మద్దతు ధర ఏ గ్రేడ్‌కు 2060రూపాయలు, కామన్ గ్రేడ్ 2040 రూపాయలు పొందాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఎప్పటికప్పుడు ధాన్యం రవాణా చేయడానికి లారీలు అందుబాటులో లేనందున జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరలో సమస్య పరిష్కరిస్తామన్నారు.

# దేశంలో బీఆర్ఎస్‌దే ఘన విజయం

నాగార్జునసాగర్, ఏప్రిల్ 27 ప్రభాతవార్త:



నందికొండ మున్సిపాలిటీ ఐదోవార్డులో కౌన్సిలర్ హీరేకార్ రమేష్ జీ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం హిల్‌కాలనీ మెయిన్ బజార్ నందు ఘనంగా నిర్వహించడ ం జరిగింది. ఈ సందర్భంగా రమేష్ జీ జెండా ఎగురవేసి మాట్లాడుతూ రాబోయే రోజులలో రాష్ట్రంలో, దేశంలో బిఆర్ఎస్ పార్టీదే ఘన విజయమని రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు ఇచ్చిన ఘనత గౌరవ ముఖ్యమంత్రి కెసిఆర్‌కే సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఇర్ల రామకృష్ణ, రమావత్ మమతానాయక్, ఆదాసు నాగరాణివిక్రమ్, శిరీషమోహన్‌నాయక్, బిఆర్ఎస్ నాయకులు లింగాల పెద్దలు, చాంద్‌పాషా, కందగట్ల వీరయ్య, పిట్ట సైదులు, కండెల వెంకటేశ్వర్లు, మైలపల్లి రమణ, సర్వారెడ్డి, మంద కిషోర్, ఉక్కు, అస్గర్, పెరికి వెంకటేశ్వర్లు, శివకుమార్, బద్దపాక విష్ణు, గౌసు తదితరులు పాల్గొన్నారు.

# మల్లయ్య ఆశయసాధనకు కృషి చేయాలి

నల్లగొండ టౌన్, ఏప్రిల్ 27 ప్రభాతవార్త



గంగపుత్రుల హక్కుల, సమస్యల సాధణ కోసం అనునిత్యం ముఖ్య భూమిక పోషించిన గంగపుత్ర సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షుడు సర్దార్ మల్లయ్య ఆశయసాధన కోసం ప్రతి ఒక్క బెస్త కులస్తులు కృషి చేయాలని గంగపుత్ర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గడప శ్రీహరి అన్నారు. గురువారం పట్టణంలోని ఎస్‌బిఆర్ ఫంక్షన్ హాల్‌లో గంగపుత్ర సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు మల్లయ్య, జిల్లా మాజీ అధ్యక్షుడు తవిడబోయిన సాయినాథ్ సంస్మరణ సభకు హాజరై వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్లయ్య అనంత రామన్ కమీషన్, మండల్ కమీషన్ సమయంలో ముఖ్య భూమిక పోషించి బెస్త కులస్తులకు అత్యంత వెనుకబడిన సంచార కులస్తులను బిసి ఏలో చేర్చడం జరిగిందన్నారు. తెలంగాణ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు కొప్పు రాంబాబు, గంగపుత్ర సంఘం డివిజన్ అధ్యక్షులు గడిగ శ్రీనివాసులు, సైదులు మాట్లాడుతూ తవిడబోయిన సాయినాథ్, గంగపుత్రుల ఐక్యత కోసం అహర్నిశలు కృషి చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్రప్రకాష్, యువజన రాష్ట్ర అధ్యక్షుడు ఏసీ సుధాకర్, కొప్పు సుభాష్, చంద్రబోస్, ఎంపిటిసిలు వడ్డేబోయిన రాము, తవిడబోయిన భవాని, కౌన్సిలర్ గడిగ హిమబిందు, రాము, సతీష్‌కుమార్, రవికుమార్, వీరరాజు, వెంకటయ్య, సైదులు, వెంకన్న, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# జూనియర్ పంచాయతీ కార్యదర్శులను క్రమబద్ధీకరించాలి

నల్లగొండ టౌన్, ఏప్రిల్ 27 ప్రభాతవార్త

జూనియర్ పంచాయితీ కార్యదర్శుల సర్వీస్‌ను క్రమబద్ధీకరించాలని కోరుతూ గురువారం పంచాయితీ కార్యదర్శులు ధర్నా నిర్వహించారు. అనంతరం వివివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని జిల్లా కలెక్టర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా జూనియర్ పంచాయితీ కార్యదర్శుల సంఘం నాయకులు మాట్లాడుతూ గ్రామాల అభివృద్దే ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదేశాల మేరకు 9355 మంది 2019లో 9885 మంది జూనియర్ పంచాయితీ కార్యదర్శుల నియామకం జరిగిందన్నారు. ముఖ ్యమంత్రి కెసిఆర్ ఆదేశాలను గౌరవిస్తూనే గ్రామాల సమగ్ర అభివృద్ధికి పాటుపడ్డామని తెలిపారు. నాలుగు సంవత్సరాల ప్రొబేషన్ పీరియడ్ ఈ నెల 11తో పూర్తి అయిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి రెగ్యులర్ చేయడం కోసం ఎలాంటి ఉత్తర్వులు రానందున జూనియర్ పంచాయితీ కార్యదర్శులు రాష్ట్ర వ్యాప్తంగా సమ్మెకు సిద్దమవుతామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని జూనియర్ పంచాయితీ కార్యదర్శులు, మండల, డివిజన్,చ జిల్లా కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

# గౌడ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



హుజూర్‌నగర్‌రూరల్ ఏప్రిల్ 27 ప్రభాతవార్త

మండలంలోని గోపాలపురంకు గ్రామానికి చెందిన చామకూరి మంగమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. వారి కుటుంబానికి రూ.10 వేలు ఆర్థిక సహాయం అందజేసిన హుజూర్‌నగర్ మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ముడెం గోపిరెడ్డి, ఎంపిటిసి చీకూరి రాజారావు, మండల టిఆర్ఎస్ పార్టీ యూత్ అధ ్యక్షులు వీరమళ్ల సుందరయ్య, కాసాని వెంకటేశ్వరు ్ల, బత్తిని గురవయ ్యలు పాల్గొన్నారు.

# సంక్షేమ బోర్డు ఏర్పాటుకై ఛలో హైదరాబాద్

**తిప్పర్తి, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:**



గ్రామీణ ప్రాంతాలలో మరియు ఐకేపి సెంటర్లలో మార్కెట్లలో హమాలీలుగా పని చేస్తున్న హమాలీ కార్మికులందరికి భవననిర్మాణ కార్మికుల మాదిరిగా సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి హమాలీ కార్మికులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేయాలని కోరుతూ ఏప్రిల్ 29న హైదరాబాద్ లేబర్ కమీషనర్ కార్యాలయం ముందు ఒక్కరోజు జరిగే ధర్నాలో మండలంలోని హమాలీ కార్మికులందరూ పాల్గొని విజయవంతం చేయాలని సిఐటియు మండల కన్వీనర్ భీమగాని గణేష్ కార్మికులకు పిలుపునిచ్చారు. గురువారం తిప్పర్తి మార్కెట్ యార్డులో హమాలీ వర్కర్స్ ఛలో హైదరాబాద్ పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని హమాలీ కార్మికులతో కలిసి పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ఐకేపి సెంటర్లలో గ్రామీణ హమాలీలుగా పనిచేస్తున్న కార్మికులందరికి వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి ప్రభుత్వ సంక్షేమ ఫలాలను చేరవేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 55 సంవత్సరాలు నిండిన ప్రతి హమాలీ కార్మికునికి రూ. 6000లు పెన్షన్ ఇవ్వాలని ఐఎల్ఓ తీర్మానం ప్రకారం 50కిలోలకు మించిన బరువును నిషేదించాలని అన్నారు. ఐకేపిలో హమాలీలకు ప్రభుత్వమే నేరుగా బిల్లులు చెల్లించి, తాడు మా మూలు ఇవ్వాలని, డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు, ఇండ్ల స్థలాలు, ఇంటి జాగా ఉన్న ప్రతి కార్మికునికి రూ.3లక్షలు ఇవ్వాలని ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. అన్ని రకాల హమాలీలకు పని భద్రత, కనీస వేతనం, గుర్తింపు కార్డులు, యూనిఫామ్, ప్రమాద భీమా, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకురాలు మంత్రాల మంగమ్మ, చెనగోని నాగరాజు, బిక్షం, అమృతరెడ్డి, బద్రి, రవి, లింగస్వామి, వెంకన్న, పరశురాములు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## వివోఏల సమస్యలు పరిష్కరించాలని తిప్పర్తి ఎంపిడిఓ ఆఫీస్ ముందు వంటవార్పు

**తిప్పర్తి, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:**

వివోఏల సమస్యలు పరిష్కరించాలని వెంటనే వారి సమస్యలు పరిష్కరించడం కోసం ప్రభుత్వం చర్చలకు రావాలని సిఐటియు తిప్పర్తి మండల కన్వీనర్ భీమగాని గణేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం తిప్పర్తి ఎంపిడిఒ ఆఫీస్ ముందు వివోఏల ఆధ్వర్యంలో వంటావార్పు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమానికి హాజరై గణేష్ మాట్లాడుతూ వివోఏలు సమ్మె పదకొండు రోజులవుతున్న ప్రభుత్వం స్పందించడం లేదని వెంటనే ప్రభుత్వం స్పందించి వివోఏల యూనియన్‌తో చర్చలు జరిపి వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని అన్ని రంగాల కార్మికులను మద్దతు తీసుకొస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఈకార్యక్రమంలో సిఐటియు నాయకులు మంత్రాల మంగమ్మ,



ఎలుక కోటిరెడ్డి, లెంకల వసంత, అవుట సైదులు, సువర్ణ, సామ్రాజ్యం, పర్వరాం, మల్లయ్య, నాగరాజు, పుష్ప, లక్ష్మి, రమణా, నాగమ్మ, విజయ, కాశింబీ అశ్విని, సంధ్య రేణుకా, అనిత, అన్నపూర్ణ, రమణ, వసుమతి, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

## భక్త మార్కండేయ స్వామి దేవాలయానికి రూ. 2లక్షల విరాళం

**తిప్పర్తి, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:**

తిప్పర్తి మండలంలోని రామలింగాలగూడెంలో శ్రీభక్తమార్కండేయ స్వామి దేవాలయానికి తిప్పర్తి మండలం ఇండ్లూరు గ్రామానికి చెందిన శికాకుల రామలింగయ్య ఇటీవల శివరాత్రి సందర్భంగా భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో అభిషేకంలో స్వామివారి కృపకు ముక్తుడై ఆలయ అభివృద్ధికి నవగ్రహాలకు రూ.2లక్షల చెక్కు ఆలయ అభివృద్ధికి కమిటీ సభ్యులకు తన ధర్మపత్ని కీ.శే. రేణుక పేరు మీద జ్ఞాపకార్థకంగా అందజేశారు. ఆలయ అభివృద్ధి కమిటి మెంబర్స్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముత్తినేని శ్యాంసుందర్ మాట్లాడుతూ ఈ ఆలయం వందల సంవత్సరాల కాలం నాటి పురాతనమైన శాతవాహనులు కాలంలో చాణిక్యులు కట్టించిన ఆలయం అని అన్నారు. అభివృద్ధికి భక్తుల నిర్ణయంతో ఈనెలలో ఆలయ అభివృద్ధి కమిటి వేస్తున్నట్లు తెలిపారు. అద్దంకి



నార్కట్‌పల్లి రహదారి ప్రక్కనే ఉన్న ఈ ఆలయం సిసి రోడ్డు వెడల్పుతో పాటు శిధిల వ్యవస్థలో ఉన్న కొన్ని మరమ్మతులకు భక్తుల సహకారంతో అభివృద్ధికి అందరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈకార్యక్రమంలో ఆలయ చైర్మన్ వనపర్తి కొండయ్య, మాజీ సర్పంచ్ వనపర్తి అంజయ్య, ముత్తినేని నాగేశ్వరరావు, దొంగరి సుదాకర్, వనపర్తి సైదులు, శ్రీనివాస్, ఆలయ పూజారి రామకృష్ణశర్మ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో గ్రాడ్యుషన్ డే

**కేతేపల్లి, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:**



కేతేపల్లి మండలం కొప్పోలు అంగన్వాడీ కేంద్రంలో గ్రాడ్యుషన్ డే నిర్వహించడం జరిగింది. 5సంవత్సరాల వరకు 90శాతం మెదడు అభివృద్ధి చెందుతుంది. పిల్లలు అంగన్వాడీ సెంటర్‌లో ఆట పాటలు ద్వారా విద్యా నేర్పటం వలన శారీరకంగా, మానసికంగా సమగ్ర అభివృద్ధి జరుగుతుంది. పిల్లలు ఒక సంవత్సరం నేర్చుకున్నవి ప్రదర్శన చేసినారు. అనంతరం గ్రాడ్యుషన్ డే కార్డ్స్ ఐసిడిఎస్ సూపర్వైజర్ కళావతి మరియు అంగన్వాడీ టీచర్స్ సుమతి రాంబాబు, రహేళమ్మ తల్లులుకీ ఇవ్వనైనది.

## ఐకెపి విఓఎల సమ్మె

### కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్ధతు

### జడ్‌పిటిసి పుల్లెంల సైదులు

**మాడ్గులపల్లి, ఏప్రిల్ 27 ప్రభాతవార్త**



ఐకెపి విఓఎలకు కనీస వేతనం అమలు చేయాలని స్థానిక ఎంపిడిఓ కార్యాలయం వద్ద చేపట్టిన 11వరోజు నిరవధిక సమ్మెకు మండల కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్ధతు ప్రకటిస్తున్నట్లు మాడ్గులపల్లి జడ్‌పిటిసి పుల్లెంల సైదులు తెలిపారు. ఐకెపి విఓఎలకు మద్ధతుగా గురువారం సమ్మెలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐకెపి విఓఎలుగా పనిచేస్తున్న వారిని సెర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించి దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న విఓఎల సమస్యలను పరిష్కరించి నెలకు కనీస వేతనం అందించాలన్నారు. నెలకు రూ.3900 వేతనంతో వెట్టిచాకిరి చేయిస్తున్నారని చాలీచాలని వేతనంతో కుటుంబ పోషణభారంతో ఇబ్బందులు పడుతున్న విఓఎ సమస్యలపై ప్రభుత్వం చొరవ తీసుకొని కనీస వేతనం రూ.26వేలకి పెంచాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో పార్టీ నాయకులు ఎరుకల వెంకన్న, మోహన్, సైదానాయక్, శోభ తదితరులు పాల్గొన్నారు.

## విఓఏ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో వారి సమస్యల పరిష్కారం కోసం చేస్తున్న సమ్మెకు సంఘీభావం తెలిపిన దైద రవీందర్

**కేతేపల్లి, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:**



కేతేపల్లి మండల కేంద్రలో విఓఏల ఉద్యోగ సంఘాల యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో 11 రోజులుగా చేస్తున్న నిరవదిక సమ్మెకు సంఘీభావంగా స్థలి వద్దకు కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి దైదరవీందర్, కాంగ్రెస్ నాయకులతో వచ్చి మద్దతు తెలిపి సమ్మెకు మద్దతుగా రూ.5వేలు ఆర్థిక సహాయం అందించి వారికి ప్రసంగించగా వారు తమ సమస్యల పరిష్కారం అయ్యే వరకు మాకు అండగా ఉండాలని వినతి పత్రం అందజేశారు. మీ సమస్యలు పరిష్కారం అయ్యే వరకు కాంగ్రెస్ పార్టీ తరపున సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో కేతేపల్లి సింగిల్ విండో చైర్మన్ బోళ్ళ వెంకట్‌రెడ్డి, కేతేపల్లి యంపిపి పెరుమాళ్ళ శేఖర్, కేతేపల్లి మండల అధ్యక్షులు కంపసాటి శ్రీనివాస్, యాదవ్, ఎంపిటిసి గాజుల ప్రభాకర్, కొప్పోలు గ్రామశాక అధ్యక్షులు కప్పల సైదులు, కొండకిందిగూడెం గ్రామశాఖ అధ్యక్షులు లగిశెట్టి శేఖర్, కొత్తపేట గ్రామశాఖ అధ్యక్షులు అంజయ్య, మండల మహిళా అధ్యక్షురాలు నకిరేకంటి మంగమ్మ, అనిల్‌కుమార్, కాంతయ్య, శ్రీను, దుర్గం నాగేంద్రబాబు, యండి యూసుఫ్, చెనగోని రాజశేఖర్‌గౌడ్, వంటెపాక నక్షత్, పందిరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం

**కట్టంగూర్, ఏప్రిల్ 27 ప్రభాతవార్త**



మండలంలోని బొల్లేపల్లి గ్రామానికి చెందిన తాటి కొండయ్య భార్య పద్మ చనిపోవడంతో గ్రామానికి చెందిన మార్త నర్సిరెడ్డి, పుల్సాని సతీష్‌రెడ్డిలు రూ.పదివేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్‌పార్టీ మాజీ అధ్యక్షులు వల్లపు శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి శీను, మాజీ సర్పంచి వెంకన్న, కార్యకర్తలు వల్లపు యాదగిరిరెడ్డి, చింతల శేఖర్‌రెడ్డి, మార్త వెంకట్‌రెడ్డి, చలకాని బక్కయ్య, వర్రీ అజయ్, జక్కల యాదగిరి, నాగార్జున గట్టిగొర్ల సైదులు తదితరులు పాల్గొన్నారు.

## తడిచిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి : టిటిడిపి

**కట్టంగూర్, ఏప్రిల్ 27 ప్రభాతవార్త**

తడిచిన ధాన్యాన్ని పూర్తిస్థాయిలో కొనుగోలు చేయాలని టిటిడిపి భువనగిరి పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి నూకల శ్రీధర్‌రెడ్డి, నకిరేకల్ నియోజకవర్గ టిడిపి కన్వీనర్ యాతాకుల అంజయ్యలు డిమాండ్ చేశారు. గురువారం వారు కట్టంగూర్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ యాసంగి ధాన్యం కొనుగోలు చేయడానికి కొనుగోలు కేంద్రాలు అన్ని గ్రామాల్లో తక్షణమే ప్రారంభించాలన్నారు. తడిసిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేసి, నష్టపోయిన వరిపంటకు తోటలకు నష్టపరిహారం ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యాసంగి ధాన్యం కొనుగోలు చేయడానికి 7వేల కేంద్రాలు తెరిచామని కొనుగోలు కూడా ప్రారంభం చేశామని ప్రభుత్వం చేసిన ప్రకటన వాస్తవాలకు దూరంగా ఉన్నదని మార్కెట్లలోకి వచ్చిన ధాన్యం వారాలు గడిచిన కొనకపోవడంతో రైతులు మార్కెట్లలోనే ఉండి ధాన్యం కాపలా కాస్తున్నారు. గతరెండు రోజులుగా అకాల వర్షాల వల్ల మార్కెట్కు తెచ్చిన ధాన్యం తడిచిపోయిందని ఈ నష్టానికి కమిటీలే భరించాలని వారు డిమాండ్ చేశారు. గత రెండు రోజులుగా అకాల వర్షాలు పిడుగుపాటు వల్ల పంట నష్టం జరిగిందని, ప్రభుత్వ వెంటనే కొనుగోలు ప్రారంభించాలని నష్టపోయిన పంటలకు పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. అకాల వర్షంతో పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని, రైతులు ఆందోళనకు దిగక ముందే ప్రభుత్వం కొనుగోలు వేగవంతం చేయాలని టిటిడిపి పార్టీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుందన్నారు. ఈసమావేశంలో టిటిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గద్దపాటి వెంకటేశ్వర్లు, టిటిడిపి మండలపార్టీ అధ్యక్షులు బూరుగు తిరుమలేష్‌గౌడ్, దెందె సైదులు, గద్దపాటి పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

# వివాదాస్పదమైన లక్ష్మీదేవికాల్వ ధాన్యం కొనుగోలు కేంద్రం స్థలం

అడ్డగూడూరు ప్రభాతవార్త:
మండలంలోని లక్ష్మీదేవికాల్వ ధాన్యం కొనుగోలు కేంద్ర స్థలం వివాదమై గురువారం తహసిల్దార్ దశరథ నాయక్, ఎస్ఐ ఉదయ్‌కిరణ్ పరిశీలించారు. ఈ స్థలంలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరమితి సంఘం(పీఏసీఎస్)కు, గౌడ కులస్తులకు, ఎస్సీలకు, స్థల వివాదం జరుగుతుంది. గౌడ కులస్తులు వారి కులదైవం కాటమయ్య గుడులు వారిదొడ్ల జాగలో నిర్మాణం చేస్తున్నారు. వారి హద్దు వరకు ఓ వైపు రాతి కడిలు నాటగా ఆస్థలం తమకు చెందినది అని పిఏసిఎస్ ఫిర్యాదుతో దొడ్ల జాగల బాధితులపై కేసు నమోదు చేసి తహసిల్దార్ వద్ద బైండవర్ చేసారు. పిఏసిఎస్ వారు మా భూములు ఎలా పిఏసిఎస్‌కు ఎలా కేటాయిస్థారని ప్రశ్నించినందుకు కక్ష్యపూరితంగా కాంగ్రెస్ వారిపై కేసులు పెట్టి బీఆర్ఎస్ వారిపైన కేసులు చేయలేదని బాధితులు ఆరోపించారు. గురువారం తహసిల్దార్, ఎస్ఐ సమక్షంలో పిఏసిఎస్ సీఈఓ వెంకటేశ్వర్లు తమ సిబ్బందితో దొడ్లకు వేసుకున్న కంపతో పాటు రాతి స్థంబాలను తొలగి ంచారు. ఎలాంటి అంవా ంఛనీయ ఘట నలు జరగకుండా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కొం దరు పోలీసులు మఫ్టిలో రాగ, మరికొందరు ఊరి స మీపంలో మొప ంరించారు. తహసిల్దార్ వెం టనే కొనుగోలు కేంద్రం ప్రారంభించి ధాన్యం కొనుగోలు చేయాలని, రైతు లకు ఇబ్బందులు లేకుండా చూడాలని పిఏసిఎస్ సీఈఓను ఆదేశించారు. శుక్రవారం ప్రారంభిస్తామని సీఈఓ





తెలిపారు. బాధిత రైతుల మేము 1956 నుండి కబ్జాలో ఉన్నామని, మాకు తెలియకుండా పిఏసిఎస్ వారు తప్పుడు పట్టా చేయించుకోవాలని కుట్ర చేస్తున్నారని కోర్టును ఆశ్రయిస్తామని తగు ఆధారాలతో హైకోర్టుకు వెళ్ళారు. ఈ ప్రభుత్వ బంచరాయి భూమి సర్వే నెంబర్ 429లో అక్రమించుకున్న భూమి వెలికి తీసి అక్కడ ఉన్న దేవాలయాలు, శివాలయం, ఎల్లమ్మ గుడి, దుర్గమ్మ గుడి, పాపమ్మ గుడి, కాటమయ్య గుడ్లకే చెందేటట్లు చూడాలను పలువురు రైతులు పేర్కొన్నారు. పండుగలు నిర్వహణ అనంతరం మార్కెట్ నిర్వహనకు మాకు అభ్యతరం లేదని పలువురు రైతులు తెలిపారు.

# కార్మికుల హక్కుల పరిరక్షణ మేడే

చండూరు, 27ఏప్రిల్,ప్రభాతవార్త:
కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్నకార్మిక వ్యతిరేక విధానాలపై ఐఖ్య ఉధ్యమాలకు సిద్దం కావాలని ఏఐటియుసి సీనియర్ నాయకులు ఉజ్జిని రత్నాకర్‌రావు పిలుపునిచ్చారు. చండూరులోని దోటి వెంకన్న అధ్యక్షతన జరిగిన కార్మిక సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ మొదటిసారిగానే 8గంటల పనిదినం కావాలని,శ్రమకుతగ్గ ఫలితంగా వేతనం ఉండాలని పిలుపునిచ్చి ఉధ్యమించి సాధించుకున్న రోజే మేడే అని అన్నారు.గత 75 సంవత్సరాలుగా అనేక పోరాటాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను నరేంద్రమోడి నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం కార్పోరేట్ శక్తులకు అనుకూలంగా మారుతున్నదని,44కార్మిక చట్టాలను నాలుగు కోడ్‌లుగా విభవించి కార్మికుల హక్కుల పైన , సమాజిక బద్రత లేని పరస్థితి కల్పించిందని అన్నారు. అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులందరికి ఉద్యోగ భద్రత,ఉపాధిహామి, పిఎఫ్, ఈఎస్ఐ కల్పిస్తామని ప్రకటించిన ప్రభుత్వాలు కనీస వేతనం కూడా కల్పించలేదన్నారు.వీటికోసం



ఐక్య ఉధ్యమాలకు సిద్దం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి నల్పరాజు సతీష్, హమాలి కార్మిక సంఘం నాయకులు నల్లగంటి సత్యం, రవి, భవన నిర్మాణ కార్మిక సంఘం రాసాల వెంకన్న, పాల్గొన్నారు.

# హుజూర్‌నగర్ నియోజకవర్గాన్ని అభివృద్ధిపరచడం శానంపూడి సైదిరెడ్డికే సాధ్యం

**- సిసి రోడ్డుపనులను ప్రారంభించిన పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ గుండా ఫణి రాంరెడ్డి**

హుజూర్‌నగర్ ఏప్రిల్ 27 ప్రభాతవార్త
హుజూర్‌నగర్ మున్సిపాల్టీపరిధిలోని 10వ వార్డు రామాలయం బజార్‌లో శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చన రవి సహకారంతో మంజూరు అయిన సుమారు రూ.2 లక్షల సిసి రోడ్డు పనులను పట్టణ అధ్యక్షుడు చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, కౌన్సిలర్ గుండా ఫణిరాంరెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర భ్ంగా పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి మాట్లాడుతూ హుజూర్‌నగర్ పట్టణంలో రూ.50కోట్లతో మెయిన్ రోడ్లు పూర్తి చేయడం జరిగింది. పట్టణంలో అన్ని అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ అభివృద్ధిలో భాగంగా మిగిలిన రోడ్లు కూడా ఎమ్మెల్యే సైదిరెడ్డి సహకారంతో అతి త్వరలో పూర్తి చేయడం జరుగుతుందని హుజూర్‌నగర్ నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా పని చేస్తున్న జనం కోసం జనం మద్యే ఎప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడు మన ఎమ్మెల్యే సైదిరెడ్డి అని పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో వార్డు అధ్యక్షుడు పులిచింతల వెంకటరెడ్డి, వార్డుఉపాధ్యక్షులు పురుషోత్తంరెడ్డి, దేవరం రాంరెడ్డి, బాచిమంచి కొండయ్య, ముదుంబై దామోదచార్యులు, రామన్న తదితరులు పాల్గొన్నారు.

# మారు మూల ప్రాంతాల్లో సైతం పోస్టల్ సేవలు

దామరచర్ల ఏప్రిల్ 27 ప్రభాతవార్త
మారు మూల పల్లెల్లో సైతం పోస్టల్ సేవలు అందించడమే లక్ష్యంగా తపాలాశాఖ కృషి చేస్తుందని సూర్యాపేట జిల్లా తపాలాశాఖ సూపరిండెంట్ వడ్లమూడి వెంకటేశ్వర్లు, సహాయ సూపరిండెంట్ మహ్మద్ నయిముద్దీన్‌లు అన్నా రు. మండలంలోని కల్లేపల్లి గ్రామంలో గురువారం నూతన బ్రాంచ్ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్బ ంగా ఆయన మాట్లాడుతూ ఉత్తరాలు బట్వాడా చేయడమే గాకుండా తపాలా సేవలు అనేక కార్యకలాపాలను కొన సాగిస్తుందని, బ్యాంకింగ్, బీమా సేవలు కూడా సామాన్య ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చి ప్రతే ్యక పథకా ల ద్వారా డిపాజిట్లపై బ్యాంకుల కంటే అధికంగా వడ్డీలు అందజేస్తూ, ఆసరా పెన్షన్లను అందజేస్తూ అనేక రకాలు గా మారుమూల ప్రజలకుకూడా తపాలా సేవలు



అందుబాటులో ఉండేలా కృషి చేస్తున్నామని అన్నారు. ఇట్టి అవకాశాన్ని ప్రజలు ఆదరించి తపాలా సేవలను సద్వినియోగం చేసుకోవడమేగాక చేయూతనందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాలోతు జనార్ధన్, ఎంపిటిసి శారద, బంగారు మైసమ్మ ఆలయచైర్మన్ పాచ్యునాయక్, హాతీరాంనాయక్, ఎస్‌పిఎం మోతీలాల్, డిపిఎంలు బాల సత్యనారాయణ, కోక్యనాయక్, నర్సింహారెడ్డి,అశోక్, ఎర్రానాయక్, వెంకటేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ తోనే దేశ అభివృద్ధి

నార్కట్‌పల్లి, ఏప్రిల్ 27 ప్రభాతవార్త



తెలంగాణను అభివృద్ధి పథంలో ముందుకు నడుపుతున్న కేసీఆర్ సారధ్యంలోనే బిఆర్ఎస్ దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుందని నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య,నల్లగొండ జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి మరియు జిల్లా ప్రజాప్రతినిధులు అభిప్రాయపడ్డారు.గురువారం బిఆర్ఎప్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ భవన్‌లోని పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మంత్రి కేటీఆర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్లీనరిలో వారు పాల్గొని జెండా ఆవిష్కరణలో పాల్గొన్నారు.

# ఛలో నల్లగొండను విజయవంతం చేయండి

నార్కట్‌పల్లి, ఏప్రిల్ 27 ప్రభాతవార్త
మోసపూరితమై హామీలతో విద్యార్థులను నిరుద్యోగులను మోసం చేయడంతో పాటు ప్రశ్నాపత్రాల లీకేజీలతో అందరి భవిష్యత్తుతో అడుకుంటున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీరును ఎండగడుతూ ఏఐసిసి అధిష్ఠానం మద్దతుతో మహాత్మాగాంధి విశ్వవిద్యాలయం నుండి నల్లగొండ వరకు నిర్వహించనున్న నిరుద్యోగ ర్యాలీని విజయవంతం చేయాలని నార్కట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బత్తుల ఉషయ్య , యల్లారెడ్డిగూడెం ఉపసర్పంచ్ వడ్డె భూపాల్ రెడ్డిలు పిలుపునిచ్చారు.కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపెయినర్ ఎంపి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి హాజరుకానున్న నేపథ్యంలో పార్టీ శ్రేణులు, నార్కట్పల్లి మండల ప్రజాప్రతినిధులు, నాయకులు ముఖ్యంగా విద్యార్థులు, నిరుద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# గ్రంధాలయాల అభివృద్ధికి తోడ్పడాలి

నార్కట్‌పల్లి, ఏప్రిల్ 27 ప్రభాతవార్త



గ్రంధాలయాల అభివృద్ధికి సహకరించాలని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రాష్ట్ర మంత్రి కేటీఆర్‌కు విన్నవించినట్లు జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి తెలిపారు.గురువారం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా హైద్రాబాదులోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన ప్లీనరీలో ఆయన కేటీఆర్‌కు శుభాకాంక్షలు తెలిపి గ్రంధాలయాల అభివృద్ధికి సహకరించాలని కోరగా సానుకూలంగా స్పందించారని తెలిపారు.

# మే 2 నుండి డిగ్రీ పరీక్షలు

నార్కట్‌పల్లి, ఏప్రిల్ 27 ప్రభాతవార్త
మే2 నుండి 22 వరకు డిగ్రీ పరీక్షల షెడ్యూల్ ను ప్రకటించారు కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డా॥మిరియాల రమేశ్.మోదటి సంవత్సరం వారికి ఉదయం, రెండు మూడు సంవత్సరాల వారికి మధ్యాహ్నం పరక్షలు నిర్వహించనున్నందున విద్యార్థులు ఈ విషయానలు గమనించి మారుతున్న వాతావరణం దృష్ట్యా తగు జాగ్రత్తలు తీసుకుంటూ పరీక్షలకు హాజరు కావాలని కోరారు.పరీక్షల రుసుము చెల్లించిన వారికే అవకాశముంటుందని ఆయన తెలిపారు.